


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 21-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 37 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండేది

## ఒకే ఒక్కడు.. పోలీస్

నేడు పోలీసు అమర వీరుల దినోత్సవం

ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ - పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం.

అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణకు నేటితో సరిగ్గా 57 ఏళ్లు.

పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా తరువాయి 2లో

### రౌడీషీటర్ హత్య కేసులో

## రవిబాబు లొంగుబాటు



### తదుపరి విచారాణ చేపడుతున్న పోలీస్ అధికారులు

### రవిబాబు సస్పెన్షన్‌కు రంగం సిద్ధం

### నేను నిర్దోషిని..

విశాఖ క్రైం : విశాఖలో సంచలనం సృష్టించిన గాజువాక రౌడీషీటర్ గేదెలరాజు హత్యకేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ఏపీఎస్ ఆర్టీసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ దాసరి రవిబాబు ఇంతకాలం పోలీసుల కన్నుగప్పి తప్పించుకు తిరుగుతూ ఎట్టకేలకు చోడవరం పోలీసుస్టేషన్‌లో శుక్రవారం లొంగిపోయారు. గేదెల రాజు హత్య కేసులో ఏ1 నిందితుడైన దాసరి రవిబాబు.. గత రెండు వారాలుగా పరారీలో ఉన్నారు. అయితే అనూహ్యంగా శుక్రవారం ఉదయం రూరల్ ప్రాంతంలోఉన్న చోడవరం పోలీసు స్టేషన్‌కు జాగింగ్ డ్రెస్‌లో నడుచుకుంటూ నేరుగా చేరుకుని అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు. ఈ నెలలో జరిగిన గెదెల రాజు హత్యోదంతం నాటినుండి డీఎస్పీ రవిబాబు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఒక రౌడీషీటర్ హత్య కాబడితే సాధారణ దర్యాప్తు చేసిన పోలీసులు ఈ కేసును ప్రెస్టీజియస్‌గా తీసుకుని కేసును నగర సీపీ, జేసీపీ సారథ్యంలో దర్యాప్తు చేస్తుండగా పలు కీలక విషయలు వెలుగు చూశాయి. విశాఖ నగరంలో సంచలనం సృష్టించిన రెండు హత్య కేసుల్లో తరువాయి 2లో

### దేవుని ఆశీస్సులతోనే

## ప్రజలకు సేవ

### యూపీఏ ప్రభుత్వం నా సాయం తీసుకోలేదు

### కేదార్‌నాథ్‌లో ప్రధాని నరేంద్రమోదీ



కేదార్‌నాథ్: దేవుడి ఆశీస్సుల వల్లే 125కోట్ల మంది ప్రజలకు తాను సేవ చేయగలుగుతున్నానని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్ ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. దీపావళి మరుసటి రోజు.. కేదార్‌నాథ్‌కి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తరువాయి 2లో

## నల్లధనం సమాచారం లేదు : ఆర్‌బీఐ



దిల్లీ: పెద్దనోట్ల రద్దు తర్వాత ఎంత మొత్తంలో నల్లధనం పట్టుబడిందనే దానిపై తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. ఆర్టీఐ(సహచట్టం) ద్వారా ఓ వ్యక్తి నల్లధన సమాచారాన్ని కోరగా ఈ విషయాన్ని వెల్లడించింది. ఇప్పటి వరకు 9,711.62 మిలియన్ల విలువ కలిగిన రద్దయిన రూ.500నోట్లు, 4,709.72 మిలియన్ల విలువైన వెయ్యి నోట్లు ఆర్‌బీఐ వద్దకు వచ్చినట్లు తెలిపింది.

నకిలీ నోట్ల వివరాలను కూడా చెప్పేందుకు నిరాకరించింది. కేంద్రం ఇచ్చిన సమాచారం ప్రకారం జూన్ 30, 2017 వరకు 15.28 ట్రిలియన్ విలువ కలిగిన అయిదు వందలు, వెయ్యినోట్లు.. ఆర్‌బీఐ, బ్యాంకుల్లో డిపాజిట్ అయ్యాయి.

పెద్ద నోట్ల రద్దుకు ముందు 17.74 ట్రిలియన్ విలువల కలిగిన నోట్ల పంపిణీ జరిగింది.

కొత్తగా తీసుకొచ్చిన రూ.500, రూ.2000 నోట్లపై వస్తున్న ముద్రణా లోపాల గురించి సమాచారం ఇచ్చేందుకు ఆర్‌బీఐ తిరస్కరించింది.

గత నవంబరులో రూ.500, రూ.1000 నోట్లను లెక్కించేందుకు 66 సీవీపీఎస్(కరెన్సీ వెరిఫికేషన్ అండ్ ప్రాసెసింగ్ సిస్టమ్స్) యంత్రాలను ఉపయోగించినట్లు ఆర్‌బీఐ ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే.

## అవగాహనతో గిరిజనుల్లో ప్రగతి

**ఆచార్య జి.నాగేశ్వరరావు**



ఆంధ్రా యూనివర్సిటీ : ప్రభుత్వాలు అందించే పథకాలపై తగిన అవగాహన కల్పించడం ద్వారా గిరిజనుల ప్రగతికి మార్గం చూపాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్(సిఇఎస్ఎస్) ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల అభివృద్ధి అంశాలపై రెండు రోజుల మేధోమథన సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు పథకాల రచనలో ప్రభుత్వాలకు సహకరిస్తుందన్నారు. గిరిజనులు వికాసానికి ఏర్పాటు చేసిన పథకాలను వీరు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేక పోతున్నారన్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య అంతంత మాత్రంగానే ఉంటోందన్నారు. సాంప్రదాయాలు, కట్టుబాట్లు సైతం కొంత అవరోధాన్ని తరువాయి 2లో

## స్మృతి రియల్ హీరోస్

### పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



విశాఖపట్నం: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని ద్రోణ కన్సల్టెన్సీ అధినేత సురేష్‌బేతా రూపకల్పన చేసిన స్మృతి అనే కరపత్రాన్ని విశాఖజిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ విడుదల చేశారు. ఈ రియల్ హీరోస్ పత్రంలో అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ఎందుకు పాటిస్తారో వివరించారు. ఇందులో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన స్వర్గీయ చదలవాడ ఉమేష్‌చంద్ర, పరదేశినాయుడు, కె.ఎస్. వ్యాస్, కృష్ణ ప్రసాద్, ముద్దాడ గాంధి, కరణం నాగవర ప్రసాద్, దాదావల్లి మొదలగువారి గురించి క్లుప్తంగా వివరించారు. ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తమ ప్రాణాలను పణంగా పెట్టిన వారికి నివాళులర్పిస్తూ వారి ఆశయసాధన కోసం పనిచేస్తామని ప్రతిన బూనారు. పోలీసులు కట్టుకున్నవారిని, కన్న వారిని విడిచి విధి నిర్వహణే పరమావధిగా భావిస్తూ ప్రాణా లను తృణప్రాయంగా చేసిన బలిదానాన్ని ప్రతిరోజు స్మరించుకోవాలని పేర్కొన్నారు. దేశమంతా తరువాయి 2లో



### పట్టిసీమ

## కల నెరవేరింది

విజయవాడ: పట్టిసీమ ద్వారా 80 టీఎంసీల నీరు తీసుకురావాలన్న సీఎం చంద్రబాబునాయుడి కల నెరవేరిందని ఏపీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూగర్భ జలాల సగటు 10.44 మీటర్లుగా ఉందని తరువాయి 2లో






### గవర్నర్ నరసింహన్‌కు మాతృ వియోగం

వార్త 8లో..

*కట్టుకున్నవారిని, కన్న వారిని విడిచి*
*విధి నిర్వహణే పరమావధిగా భావిస్తూ*
*దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా విడిచిపెట్టిన*
*పోలీసు అమరవీరులకు జోహార్!!*

### టేకిట్ ఈజీ




మళ్ళీ మీ అభిమాన హీరో దగ్గరకి వెళ్ళొచ్చినట్టున్నావ్... !?







# ఆధ్యాత్మికతతోనే మనశ్శాంతి



రావులపాలెం : చెడును నిర్మూలించి మంచిని పెంపొందించే మానవత్వాన్ని మేలుకొల్పేదే ఆధ్యాత్మిక తాత్విక జ్ఞానమని పీఠాధిపతి ఉమర్ ఆలీషా అన్నారు. రావులపాలెం సిఆర్‌సి వృద్దుల ఆశ్రమంలో శుక్రవారం పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా పీఠాధిపతి మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో అక్టోబరు 20 నుండి నవంబరు 5 వరకు పలు గ్రామాలు, పట్టణాలు, నగరాలు, ఏజన్సీ మెట్ట ప్రాంతాలలో జ్ఞాన చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కార్తీక మాసంలో మానవులు అహంకారాన్ని వీడి బేదాభిప్రాయాలు విడచి గుణవంతులుగా జీవించినట్లయితే మానవత్వానికి సార్ధకత కలుగుతుందన్నారు. ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేస్తున్న పీఠాధిపతులను అభినందించారు. మానవుడు నిత్య జీవితంలో కష్టాలు, ఆపదలు, అనారోగ్యాలు, ఒత్తిడిలు కారణంగా ఉద్రిక్తతకు లోనవుతున్నాడని ఇటువంటి కార్యక్రమాలకు హాజరైతే సమస్యలు ఎదుర్కొనే సామర్ధ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి అధ్యక్షులు మల్లిడి కనికిరెడ్డి, మాజీ అధ్యక్షులు నందం వీర వెంకట సత్యనారాయణ, జిల్లా టింబర్ డిపో అధ్యక్షులు పోతంశెట్టి కనికిరెడ్డి, యోగా గురువులు కర్రి సత్తిరెడ్డి, పేరిచర్ల పుల్లంరాజు, మెర్ల సత్యనారాయణ, దొర, కన్వీనర్ పేరూరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

# నేడు ఆంకోశాలో జాబ్‌మేళా

## ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : విశాఖదక్షిణం, జిల్లా పరిషత్ దరి ఆంకోశా సమావేశ మందిరంలో ఈ రోజు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 30 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి ఈ మేళా ప్రారంభం అవుతుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ద్యేయమన్నారు. నిరుద్యోగ భృతిపై కూడా త్వరలో ప్రకటన వస్తుందన్నారు.

## మద్యపానం నిర్మూలనతో మహిళలకు నిజమైన దీపావళి



పిఠాపురం : రాష్ట్రంలో మద్యపానాన్ని నిర్మూలించిననాడే మహిళలకు నిజమైన దీపావళి అని జనవిజ్ఞానవేదిక పట్టణ అధ్యక్షుడు కె.అప్పారావు అన్నారు. స్థానిక రథాలపేట అంబేద్కర్ సెంటర్ వద్ద మద్యపాన వ్యతిరేక ప్రచార సమితి ఆధ్వర్యంలో కార్యక్రమంలో అప్పారావు మాట్లాడుతూ మద్యాన్ని సేవించడం వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్ధికంగా చితికి పోతున్నాయన్నారు. అంతేగాక అనారోగ్యానికి గురై ఆయా కుటుంబాలు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నాయన్నారు. మద్యపాన వ్యతిరేక ప్రచార సమితి జిల్లా కన్వీనర్ ఎన్.సూర్య నారాయణ మాట్లాడుతూ విచ్చలవిడిగా మద్యాన్ని ప్రోత్సాహించడం బాధకరమన్నారు. మద్యాన్ని కేవలం ఆదాయ వనరులుగా చూసినంత కాలం ప్రజారోగ్యానికి తీవ్రనష్టం వాటిల్లుతుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం మద్యాన్ని ప్రోత్సాహించడం క్షమించరాని విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ నాయకులు ఐ.వి.ఆర్.మణికంఠ, సతీష్, కరణం విశ్వనాధం, పి.రాజుకుమార్, కురాకుల సింహాచలం, ఎస్.పి.శ్రీకాంత్, గింజాల రామకృష్ణ, పిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు మాడుగుల మీదుగా ఆర్టీసి బస్సుల మళ్లింపు




మాడుగుల : మండలంలోని ఎట్టకేలకు ఘాటీరోడ్డు సెంటర్ నుండి మాడుగుల మీదుగా ఆర్టీసి బస్సులు తిరిగే కార్యక్రమాన్ని స్థానిక భారత నిర్మాణ సేవ, టిడిపి నాయుకులు చేపట్టారు. ఈసందర్భంగా టిడిపి నాయుకులు మజ్జి రామారావు, పుప్పాల అప్పలరాజు, మజ్జి తాతబాబు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా మాడుగుల గ్రామం మీదుగా ఆర్టీసి బస్సులు తిరగక పోవడం వలన గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారన్నారు. స్థానిక భారత నిర్మణ సేవ ఆద్వర్యంలో ప్రజాసంఘా లు, వామపక్షాల ఆందోళన తో టిడిపి ప్రభుత్వం స్పందించిందన్నారు.

దీనిపై టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి గవిరెడ్డి రామానాయుడు ఆద్వర్యంలో ఇక్కడ సమస్య ను మంత్రి అచ్చేంనాయుడు దృష్టికి తీసుకెళ్లి మాడుగుల మీదుగా బస్సులు తిరిగే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈకార్యక్రమంలో ఆర్టీసి డిఎం ప్రవీణ మాట్లాడుతూ కొన్ని లగ్జరీ బస్సులు తప్పా మిగతా ఆర్టీసి సర్వీసులన్ని మాడుగుల మీదుగా ప్రయణం సాగిస్తాయని దీనికి ప్రజలు కూడా సహకరించాలని ఆమే కోరారు.

## "కరాటే"లో ఆలమూరు సిద్ధార్ధ విద్యార్ధులు ప్రతిభ

ఆలమూరు : ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ఆలమూరు శ్రీ సిద్ధార్ధ స్కూల్ విద్యార్ధులు పలు బహుమతులు గెలుచుకుని తమ ప్రతిభను చాటుకున్నారు. గ్రీన్‌బెల్ట్ 'ఎ' విభాగంలో పి.సందీప్‌కుమార్ ప్రధమస్థానం, జూనియర్స్ వైట్‌బెల్ట్ 'బి' విభాగంలో దేవి శ్రీవినయ్ ద్వితీయస్థానం, ఎల్లోబెల్ట్ 'సి' విభాగంలో బి. శ్రీసుదీంద్రలు బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్ధులను స్కూల్ డైరెక్టర్ కె.ముల్లారావు, కరాటే టీచర్ టి.వెంకటలక్ష్మి, ఎ.ఓ. శివరావు, ప్రిన్సిపాల్ ప్రమోద్ అభినందించారు.

## ఈ నెల 24న మండల ప్రజాపరిషత్ సమావేశం

ఆలమూరు : ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించుచున్నట్లు ఎంపిడిఓ నాతి బుజ్జి తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి గౌరవ ప్రజాప్రతినిధులు హాజరు కావలసినదిగా ఆమె కోరారు.

## బిసి గర్జనకు తరలిరండి

రావులపాలెం : ఈనెల 26 న రాజమండ్రి విఎల్‌పురంలో మార్గాని ఎస్టేట్‌గ్రౌండ్ నందు బిసి గర్జన, వన సమారాధన నిర్వహించనున్నట్లు కొత్తపేట నియోజక వర్గ బిసి సంక్షేమ సంఘ అధ్యక్షుడు మన్నే నాగేశ్వరరావు తెలిపారు. ఈ గర్జనకు బిసి నాయకులు, బిసి యువత, బిసి కులస్థులు తరలి రావాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రావులపాలెం మండల అధ్యక్షులు ఇళ్ళ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పాదగయలో ఆరంభమైన కార్తీకమాసపూజలు

పిఠాపురం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పిఠాపురం పట్టణంలోని ప్రశిద్ధ పాదగయా క్షేత్రంలో కార్తీక మాస పూజలు ఘనంగా ఆరంభమయ్యాయి. శుక్రవారం కార్తీక మాస పాడ్యమి పురస్కరించుకుని భారీ ఎత్తున పాదగయ పుష్కరిణిలో భక్తులు స్నానాలు ఆచరించారు. మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి ఆలయ ప్రాంగణంలో పాడ్యమి దీపాలు వెలిగించి కుక్కుటేశ్వరున్ని, శ్రీ రాజరాజేశ్వరీదేవిని, దత్తాత్రేయుడుని, పురుహూతికా అమ్మవారిని దర్శించి పూజించి తరించారు. కార్తీక మాస ఆరంభ సందర్భంగా పాదగయ క్షేత్రంలో ఆలయ ఈఓ చందక దారబాబు ఆకాశ దీపాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్, పలువురు భక్తులు పాల్గన్నారు

## డా॥ ఉమర్ ఆలీషా కార్తీక మాస పర్యటన

పిఠాపురం : శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా కార్తీకమాస సంధర్భంగా తెలుగు రాష్ట్రాల్లో నేటి నుండి పర్యటనలను ఆరంభించారు. విశ్వశాంతి మానవతా విలువలు, మానవత్వమే మతము, పర్యావరణ పరిరక్షణ, దేశ సమగ్రత వంటి అంశాలపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో సుమారు 45 పట్టణాలు, గ్రామాల్లో పర్యటించి గురువర్యులు సభలు, సమావేశాలు నిర్వహిస్తారని పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 20వ తేదీ ఉదయం జిల్లాలోని రావులపాలెం నుండి ఆరంభమైన పర్యటన నవంబర్ 5వ తేదీ చిత్తూరు జిల్లా రామరాజుకండ్రిగతో పర్యటన పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పలువురు భక్తులు పాల్గొని గురువర్యులు ఆశీస్సులు పొందాలని తెలియజేశారు.

## ఘాటీరోడ్డులో డ్రైనేజీ తవ్వకాలకు పరిశీలన

మాడుగుల: మండలంలోని మాడుగుల ఘాటీరోడ్డు సెంటర్‌లో తాత్కాలిక డ్రైనేజీని ఏర్పాటు చేయడానికి ఆదివారం నుండి పనులు ప్రారంభించనున్నామని అర్‌ఆండ్‌బి శాఖ డిఈ,జెఈలు వేణుగోపాల్, ప్రసాద్‌లు తెలిపారు.శుక్రవారం వారు విలేఖర్లుతో మాట్లాడుతూ ఘాటీరోడ్డు సెంటర్‌లో ఇటీవల కల్వర్టును నిర్మించడంతో పాటు రోడ్డును ఎత్తు చేయడం జరిగిందన్నారు. రోడ్డులకు ఇరువైపులా వర్షపు నీరు నిల్వ ఉండిపోతుండటం వలన ఇబ్బంది కలుగుతుందన్నారు.

## విద్యుత్ షాక్‌కు యువకుడు దుర్మరణం




భీమునిపట్నం : విద్యుత్ షాక్ తో జొనాడ గ్రామానికి చెందిన . యువకుడు బి.సురేష్ చని పోయాడు తగరపువలస దగ్గరగా ఉన్న ఒ౹కె౹డజ్ ఇంటర్నేషనల్ సూల్ లో లైటింగ్ పెడుతున్నా సమయంలో నీటిని గమనించిక పోవడం తో విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడె చనిపోయాడు పోలీసులు కేసు నమోదు చేసి దరియాపత్ చేస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

## రౌడీషీటర్ హత్య కేసులో రవిబాబు లొంగుబాటు

ఆర్టీసీలో విజిలెన్స్ డీఎస్పీ దాసరి రవిబాబును ప్రధాన నిందితుడని పోలీసు అధికారులు వెల్లడించారు. రౌడీషీటర్ కొప్పెర్ల సత్యనారాయణ రాజు అలియాస్ గేదెల రాజు హత్య కేసులో, గతేడాది సెప్టెంబరు 22న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ప్రియురాలు కాకర్ల పద్మలతది హత్యగా పరిగణిస్తూ ఆ కేసులోనూ రవిబాబు ప్రధాన నిందితుడిగా వారు పేర్కొన్నారు. రౌడీ షీటర్ గేదెల రాజు హత్యకు పోలీసు శాఖ ఓ ముఖ్య అధికారి హస్తమున్నట్లు నిర్ధారణ కావడంతో రాష్ట్రంలోనే ఈ కేసుకు ఓ ప్రత్యేకత ఏర్పడింది. ప్రజలకు రక్షణ కల్పించవలసిన పోలీసు అధికారే ప్రజల ప్రాణాలను తీయటంలో ప్రధాన పాత్రధారి కావడంతో ప్రశాంత విశాఖ నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అప్పటి నుండి కేసు దర్యాప్తులో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా క్షుణ్ణంగా ఈ కేసును కొంతమంది అధికారులు ఛేదించారు. ఈ కేసులో మొత్తం 12 మందిపై ఎఫ్ఐఆర్ వేయగా చంపిన తొమ్మిదిమందిని పోలీసులు అదుపులోనికి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఆ రోజు నుండి అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన ఏ1 దాసరి రవిబాబు (డీఎస్పీ), ఏ2 భూపతిరాజు శ్రీనివాస్ (క్షత్రియభేరి ఎడిటర్), భూపతిరాజు కారు డ్రైవర్ పరారీలో ఉండగా రెండు రోజుల క్రితమే భూపతిరాజు కారు డ్రైవర్‌ను అదుపులోనికి తీసుకున్నారు. శుక్రవారం డీఎస్పీ రవిబాబు పోలీసులకు లొంగిపోవడంతో ఈ కేసు దర్యాప్తులో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. ఇంకా ఏ2 భూపతిరాజు శ్రీనివాస్ పరారీలోనే ఉన్నారు. చోడవరంలో స్వచ్ఛందంగా లొంగిపోయిన డీఎస్పీ రవిబాబును సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ మల్లేశ్వరరావు ఉన్నతాధికారులకు సమాచారమందించి రవిబాబును విశాఖ కమిషనరేట్ పరిధిలో ఉన్న న్యూపోర్టు పోలీసు స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.

### నేను నిర్దోషిని..

రౌడీషీటర్ గేదెల రాజు హత్య కేసు దర్యాప్తు చేస్తుంటే అనూహ్యంగా యలమంచిలి ప్రాంతానికి చెందిన కాకర్ల పద్మలత మృతికేసు వివాదాస్పదమయింది. కాకర్ల పద్మలత మృతి కేసులో డీఎస్పీ రవిబాబు ప్రధాన పాత్రధారిగా ఉండి గేదెల రాజుతోనే పద్మలతకు విషమిచ్చి చంపించారని పోలీసులు నిర్ధారించి డీఎస్పీ రవిబాబును ఏ1గా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నాటకీయంగా ఇంతకాలం తప్పించుకుతిరిగిన డీఎస్పీ రవిబాబు శుక్రవారం చోడవరం పోలీసుల ఎదుట లొంగిపోయారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం రవిబాబును న్యూపోర్టు పోలీసు స్టేషన్‌కు తరలించగా అక్కడ రవిబాబు మీడియా వ్యక్తులకు తారసపడి తాను నిర్దోషినని, ఈ హత్యలతో తనకు ఎటువంటి సంబంధం లేదని కావాలనే కుట్రపూరితంగా తనపై కేసులు నమోదుచేశారని, నేను న్యాయాన్ని నమ్ముతున్నానని, నాకు న్యాయస్థానంలోనే న్యాయం జరుగుతుందని డీఎస్పీ రవిబాబు మీడియాకు తెలియజేశారు.

### డీఎస్పీ రవిబాబు సస్పెన్షన్‌కు రంగం సిద్ధం

గేదెల రాజు హత్య కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ఆర్టీసీ విజిలెన్స్ డీఎస్పీ దాసరి రవిబాబుకు రిమాండ్‌కు పంపించినట్లయితే ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తిని అధికారికంగా సస్పెండ్ చేస్తూ రిమాండ్‌కు తరలించాలి. శుక్రవారం పోలీసుల ఎదుట లొంగిపోయిన రవిబాబుకు సస్పెన్షన్ ఆర్డర్ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. తదుపరి దర్యాప్తు నిమిత్తం నగర ఏసీపీ రంగరాజు ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతుంది.

## ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండేది ఒకే ఒక్కడు.. పోలీస్

ఆశ్రయించేది పోలీసులనే. ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. నిద్రాహారాలు మాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే. సమయపాలన లేని విధులు, పైఅధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు... ఇలా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అన్ని సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్నా ఎవరూ గుర్తించడం లేదని చాలామంది పోలీసులు వాపోతున్నారు. పోలీసులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు. పోలీసులకు షిఫ్టు డ్యూటీలు అమలు చేయలంటూ ఉమ్మడి ప్రభుత్వం 2007లో జీవో జారీ చేసింది. తొమ్మిదేళ్ళు గడిచినా ఆ ఊసే లేదు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే పోలీసుల విధులు విభిన్నం. వీరికి పని గంటలతో సంబంధం ఉండదు. నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ప్రతిక్షణం ఆలోచించాల్సిందే. దీంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ ఒత్తిడి కారణంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. పోలీసులు అందరినీ పరిగణనలోకి తీసుకొంటే 80 శాతం మంది తలనొప్పి, బీపీ, మధుమేహం, మెడ, వెన్నునొప్పి ఇలా ఏదో ఒక సమస్యతో బాధపడుతున్నట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. హోంగార్డు, కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుళ్ల పరిస్థితి మరీ దారుణం. డ్యూటీకి వచ్చింది మొదలు తిరిగి ఇంటికి వెళ్లేంత వరకు విరామం లేకుండా పనిచేయాల్సిందే. బందోబస్తు డ్యూటీల్లో పాల్గొనేవారి పరిస్థితి సరేసరి. సిబ్బంది కొరత కారణంగా సెలవులు మంజూరుకాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రోజూ 40 మంది సిబ్బంది అనారోగ్యంతోనే విధులకు హాజరవుతున్నట్లు సమాచారం. ట్రాఫిక్ డ్యూటీలు నిర్వహించే సిబ్బంది కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది అనారోగ్యకర వాతావరణంలో విధులు నిర్వహిస్తున్నందున ప్రభుత్వం వారికి అదనపు వేతనం చెల్లిస్తున్నా సరైన ఆరోగ్య పరీక్షలు లేనికారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ఇన్ని సమస్యల మధ్య సమాజానికి ఇంత సేవ చేస్తున్న పోలీసులను గౌరవించడం మనందరి బాధ్యత.

## దేవుని ఆశీస్సులతోనే ప్రజలకు సేవ

2022 నాటికి సరికొత్త భారతదేశం రూపొందుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 2013లో సంభవించిన వరదల గురించి ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. 2013 వరదలు చాలా బాధాకరం. ఆ సమయంలో నేను ప్రధానమంత్రిగా లేను. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నాను. బాధితుల కోసం సహాయం చేసేందుకు సహకరిస్తానని అప్పటి యూపీఏ ప్రభుత్వాన్ని కోరాను. కానీ నా సహాయాన్ని వారు నిరాకరించారు. తర్వాత ప్రజలు భాజపాకు ఓట్లు వేసి గెలిపించారు అని మోదీ అన్నారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేదార్‌నాథ్‌లో నాణ్యమైన మౌలిక సదుపాయాలను కల్పించాం. ఇవి ఆధునికంగా ఉన్నప్పటికీ.. సంప్రదాయ విలువలను మాత్రం కాపాడుతోంది. ఈ ప్రాజెక్టుల వల్ల పర్యావరణానికి ఎటువంటి హాని జరగబోదు అని ఆయన తెలిపారు. ఉత్తరాఖండ్ అత్యంత ఇష్టమైన కొండ ప్రాంతం. కేదార్‌నాథ్‌ను అభివృద్ధి చేసి.. మళ్లీ పాత రోజులను తిరిగి తీసుకొస్తాం. హిమాలయాలు అటు ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా, సాహసోపేతంగా.. ఇలా రకరకాల వాటికి స్థావరంగా ఉంది. ప్రతీ ఒక్కరూ హిమాలయాలను దర్శించాలి అని మోదీ కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత గురించి ఆయన మాట్లాడారు. పర్యావరణాన్ని మనం రక్షిస్తే.. అది తిరిగి మనల్ని రక్షిస్తుంది అని మోదీ పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ వాసుల రక్తంలోనే క్రమశిక్షణ ఉంది, ఇక్కడ నివసించే ప్రతీ కుటుంబం నుంచి వచ్చిన ఓ వ్యక్తి సైనికుడిగా దేశానికి సేవలు అందిస్తున్నారు అని ఆయన కొనియాడారు. కేదార్‌నాథ్‌ను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని, అందుకు అయ్యే వ్యయం విషయంలో ఏమాత్రం వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

## పట్టిసీమ కల నెరవేరింది

మేరకు భూగర్భ జలాలు పెరిగాయన్నారు. పలు మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వైఎస్ హయాంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు అంచనా వ్యయాలు పెంచి దండుకున్నారని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టుపై వైవీ సుబ్బారెడ్డికి మాట్లాడే అర్హత లేదన్నారు

## స్మృతి రియల్ హీరోస్ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నిద్రలో ఉంటే శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుం బంతో కలిసి జరుపుకునే పండగ, పబ్బాలను కూడా త్యజించి ప్రజల కోసం జీవించి అందునా ప్రాణాలను పణంగా పెట్టి పోలీసులు చేసిన త్యాగానికి, నిర్వహిస్తున్న విధులకు గౌరవం చూపిస్తూ వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని స్ఫూర్తిని నింపడమే ధ్యేయంగా చేసిన ఈ ఒక చిన్న ప్రయత్నమే ఈ రియల్ హీరోస్ రూపకల్పన అని సురేష్‌బేతా పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులను ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి విశాఖ జిల్లా పోలీసు అధికారులు సురేష్‌బేతాను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, వారితో పాటుగా జి.శ్రీకాంత్, ఆర్.శ్రీనివాస్, ఎ.వెంకటరావు, ఆర్.ఎస్.సుబ్బరాజు, కడింశెట్టి పేర్రాజు, బేతా సురేష్, ద్రోణా కన్సెల్టెన్సీ, పోలీసు అమరవీరుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతో గిరిజనుల్లో ప్రగతి

కల్పించడం, తక్షణ ఆధాయాన్ని కోరుకోవడం జరుగుతోందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో గిరిజనుల జనాభాలో వైవిధ్యం ఉందన్నారు. ఏయూ కేంద్రంగా వీరిపై అధ్యయనం జరపడం మంచి పరిణామమన్నారు. సిఇఎస్ఎస్ సంచాలకులు ఎస్.గాలబ్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలు, అభి వృద్ధి ప్రయత్నంగా మేధో మధనం జరుగుతోందన్నారు. జనాభా ప్రాతిపదికన వనరుల కేటా యింపు, సబ్‌ప్లాన్ ఎలా తయారు చేయాలి, దీనికి ప్రాతిపదిక, స్వరూపానికి అవసరమైన సూచనలు తీసు కోవడం జరుగుతుందన్నారు. సబ్‌ప్లాన్ తయారీకి అవసర మైన మౌళిక సమాచారాన్ని అందించడం, దళితులు, గిరిజనుల సమస్యలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రస్ఫుటం చేసే విధంగా అధ్యయనం చేయ డం జరుగుతుదన్నారు. సిఇఎస్ఎస్ చైర్మన్, ఏయూ పూర్వ ఉపకులపతి ఆచార్య ఆర్.రాధాకృష్ణ మాట్లాడుతూ భారత దేశంలో 400 గిరిజన కులాలు ఉన్నాయన్నారు.

# విశ్వవిద్యాలయం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించండి



విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో తాత్కాలిక ఉద్యోగుల తొలగింపును వైకాపా సహించబోదని వైకాపా తూర్పు నియోజకవర్గ కన్వీనర్ వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. వర్సిటీ ఉద్యోగులకు ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. దీనిని నమ్ముకొని అనేకమంది ఉద్యోగులు జీవనం సాగిస్తున్నారన్నారు.

ఈ విషయంలో మాజీ వీసీ ఆచార్య జిఎస్ఎన్.రాజును మాత్రమే బాధ్యున్ని చేయడం సరికాదని, ఆ సమయంలో పరిపాలనా అధికారులుగా వున్న రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, ఆచార్య రామ్మోహనరావులను ప్రభుత్వం ఎందుకు బాధ్యులను చేయడం లేదంటూ ప్రశ్నించారు. ఇప్పటివరకు వర్శిటీలో జరిగిన నియామకాలు అన్నిటికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే వైకాపా ఆధ్యర్యంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. దీంతోపాటు వర్శిటీలో కంప్యూటర్ కొనుగోళ్ల విషయంలో జరిగిన అవకతవకలపై తక్షణమే విచారణ జరిపించాలన్నారు.

దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఎటువంటి సమస్య ఎదురైనా వైకాపా అండగా వుంటుందని వర్శిటీ ఉద్యోగ సంఘాలకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ సాక్షి విలేకరిపై దాడికి ఏపీడబ్ల్యూజేఎఫ్ ఖండన

విశాఖపట్నం : కర్నూల్ జిల్లా ఆళ్లగడ్డ సాక్షి విలేఖరి వెంకట కృష్ణయ్యపై రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి అఖిలప్రియ అనుచరులు దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఎ.పి. బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్లు తీవ్రంగా ఖండించాయి. కృష్ణయ్యపై దాడి చేసిన దుండగులను తక్షణం అరెస్టు చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగరశాఖ అధ్య క్షులు పి.నారాయణ్, బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ అధ్య క్షులు ఇరోతి ఈశ్వరరావులు డిమాండ్ చేశారు. అఖిలప్రియ అనుచరులు పవన్‌తో పాటు పలువురు కృష్ణయ్య ఇంట్లో ప్రవేశించి తీవ్ర పదజాలంతో దూషిస్తూ ఆయనపై దాడి చేయడం దురదృష్టకరమని అన్నారు. ఇంట్లో సామాన్లు ధ్వంసం చేశారని, చంపేస్తామని బెదిరించారని, ఈ సంఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జర్న లిస్టులకు తగు రక్షణ కల్పించాల్సిన అవ సరం ఉందని అన్నారు. జర్నలిస్టులపై రోజు రోజుకు దాడులు పెరుగుతున్నాయని, భయానక పరిస్థితుల్లో జర్నలిస్టులు పనిచేయాల్సి రావడం దురదృష్టకరమని అన్నారు. మీడియాలో పని చేసేవారు మంచి వాతావరణంలో విధినిర్వహణ చేసుకునేందుకు ప్రభుత్వం తగు పరిస్థితులు కల్పించాలని కోరారు.

ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని కృష్ణయ్యపై దాడి చేసిన వారిని వెనువెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. కృష్ణయ్యపై జరిగిన దాడిని ఖండించిన వారిలో ఎ.పి.డబ్ల్యూ.జేఎఫ్. ఆర్గ నైజింగ్ సెక్రటరీలు డి.రవికుమార్, ఎ.సాంబ శివరావు, కోశాధికారి బి.సీతారామమూర్తి తది తరులు ఉన్నారు.

# వైభవంగా 'గోవర్ధన గిరి' పూజ





విశాఖపట్నం : సాగర్‌నగర్‌లో గల ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్వర్యంలో వైభవంగా గోవర్ధన గిరి పూజను నిర్వహించినాము. తీపి బూందితో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోవర్ధన గిరి పర్వతం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ గోవర్ధన గిరి పూజ సందర్భంగా గోవర్ధనగిరి రాయకు అభిషే కములు నిర్వహించి మందిరంలో గల శ్రీ రాధాకృష్ణ మూర్తు లకు సుభద్ర బలభద్ర సమేత శ్రీ జగన్నాథునికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించడం జరిగింది. ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్ శ్రీ కృష్ణ లీలలపై తదుపరి ఇస్కాన్ మాతాజి నితాయిసేవిని గోవర్ధనగిరి విశిష్టతపై ప్రవచనం చేసి. భక్తులకు గోవర్ధనగిరి ప్రాముఖ్యతను తెలిపారు. మందిరంలో నిర్వహించిన శ్రీ హరే కృష్ణ మహామంత్ర సంకీర్తన మధురంగా సాగింది. తదుపరి భక్తులు స్వయంగా వంట చేసి తీసుకొచ్చిన తీపి ప్రసాదాలను గోవర్ధన గిరికి నివేదించినాము. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదములు అన్న ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్, మాతాజి నితాయ్ సేవిని, ఇస్కాన్ పిఆర్ఓ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, జీవిత కాల సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది నగరానికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు కృషి



అచ్యుతాపురం: పేదల సంక్షేమంకోసం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని యలమంచిలి ఎమ్ఎల్ఎ, టిడిపి రూరల్ జిల్లా అద్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. శు క్రవారం మండలంలోని మార్టూరు గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోబడ్జెట్‌లో ఉన్నప్పటికీ సిఎమ్ చంద్రబాబు పేద ప్రజల అభివృద్ధికోసం పాటుపడుతున్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. అనంతరం ఇటీవల నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాసరాజు, వైస్ ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్, జెడ్‌పిటిసి జనప రెడ్డి శ్రీనివాస రావు, టిడిపి నాయకులు జనపరెడ్డి నరసింగరావు, సర్పంచ్‌లు గట్టా లక్ష్మి, రమణ, ఈగల అప్పలనాయుడు, లాలం నాగేశ్వర్రావు, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఎయిర్‌పోర్టులను హబ్‌లుగా వినియోగించడానికి వీలుండదు

## ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డి.వరదారెడ్డి

విశాఖపట్నం: విజయవాడ, విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయాలను అభివృద్ధి చేసి హబ్‌లుగా వినియోగించు కోవాలని ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్‌ను కోరడం హాస్యాస్పదంగా వుందని ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డి.వరదారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత పౌర విమానయాన నిబంధనల ప్రకారం విదేశీ విమానయాన సంస్థలకు చెందిన విమానాలు వచ్చిపోవడం మినహా ఇండియన్ ఎయిర్‌పోర్టులను హబ్‌లుగా వినియోగించడానికి వీలుండదని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను సన్‌రైజ్ స్టేట్‌గా తీర్చిదిద్దుతామని చెబుతూ దివాళా కోరు విధానాలు అవలంభిస్తున్నారనడానికి ఇదో నిదర్శనంగా పేర్కొనవచ్చని వరదారెడ్డి అన్నారు. ఒక వైపు భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి గాను ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా వేలాన్ని నిర్వహించి కాంట్రాక్ట్‌ను కుదుర్చుకోవడం జరిగిందని చెబుతూ మరోవైపు బిఐఎఎల్‌ను అభివృద్ధి చేయాలని ఎమిరేట్స్‌ను కోరడంలో ఏది నిజమని ప్రశ్నించారు.

భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం నాబార్డు నుండి పొందిన రూ.868 కోట్ల రుణాన్ని అమరావతిలో తాత్కాలిక అసెంబ్లీ నిర్మాణం కోసం మళ్లించారని, ఈ రుణభారం ఇప్పుడు పన్ను చెల్లింపుదారులపై పడుతుందని వరదారెడ్డి అన్నారు. విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మేలని 98శాతం విమాన ప్రయాణికులు అభిప్రాయపడుతున్నప్పుడు దూరంగా వున్న భోగాపురంలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నిర్మాణం ఎలా లాభసాటిగా వుంటుందన్నారు.

# పోలీసు వ్యవస్థకే తీరని మచ్చ

## - ఖాకీ కసాయిని కఠినంగా శిక్షించాలి - ప్రజాసంఘాలు, బాధిత కుటుంబసభ్యులు డిమాండ్

గాజువాక: పారిశ్రామిక ప్రాంతం గాజువాకలో రౌడీషీటర్ కొప్పెర్ల సత్యన్నారాయణ ఎలియాస్ గేదెల రాజు ను హత్యచేసిన సంఘటనలో ప్రధాన నిందుతుడైన కసాయి ఖాకీ మాజీ ఏసిపి, ఆర్‌టిసి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంటు డీఎస్పీ దాసరి రవిబాబును కఠినంగా శిక్షించాలని, విధులనుంచి సస్పెండ్ చేయాలని, పలు ప్రజాసంఘాలు, బాధిత కుటుంబసభ్యులు డిమాండ్ చేసారు. రౌడీ షీటర్ గేదెల రాజును అత్యంత కిరాతకంగా హత్య చేసిన సంఘటనలో ప్రధాన నిందుతునిగా ఉన్న మాజీ ఏసిపి, ఆర్‌టిసి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు డీఎస్పీ దాసరి రవిబాబు అజ్ఞాతం వీడి చోడవరం పోలీస్‌స్టేషన్‌లో నాటకీయ పరిణామాలమధ్య శుక్రవారం లొంగిపోయాడు. ఈ నేపథ్యంలో పలు ప్రజాసంఘాలు, బాధిత కుటుంబసభ్యులు రవిబాబుపై తీవ్ర వ్యతిరేకత, ఆందోళన వ్యక్తం చేసారు. 'కంచే చేనును మేసిన చందంగా' ప్రజలను కాపాడవలసిన ఓ పోలీస్ ఉన్నతాధికారి తన స్వలాభంకోసం హత్యలకు కారణమవడం అత్యంత దారుణమని పలువురు మండిపడుతున్నారు. సాక్షాత్తు పాయకరావుపేట నియోజకవర్గం తెదేపా మాజీ ఎమ్మెల్యే కాకర నూకరాజు కూతురు మాజీ ఎంపిపి కాకర పద్మలతను లోబర్చుకొని, బెదిరించి తన కోర్కెలను తీర్చుకునేందుకు అక్రమసంబంధం నెరపి, వివాహం చేసుకొవలసివస్తుందని అడ్డుతొలగించుకోవడానికి సంఘ విద్రోహశక్తులైన రౌడీషీటర్ గేదెలరాజు, క్షత్రియభేరి ఎడిటర్ భూపతిరాజుశ్రీనివాసరాజుతో పాటు నగరానికి చెందిన పలువురు రౌడీషీటర్స్, కరుడు గట్టిన నేరస్తులతో జంట హత్యలకు పాల్పడి సమాజానికి కీడును తలపెట్టడం అత్యంత హేయమైనచర్యఅని స్థానికులు మండిపడుతున్నారు. పోలీసులు అంటే గౌరవం, మర్యాద, రక్షణ, అండ అనే నమ్మకం పోయేటట్లు రవిబాబు చేసిన తీరుతో తేటతెల్లమైందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని అడ్డదారులలో డబ్బును సంపాదించి, సుఖసౌక్యాలు పొందుతూ, అందుకు అవసరమైన వారిని వాడుకొని, అవసరాలు తీరాక అడ్డంగా నరికేయడానికి ప్రణాళికలు వేయడం అత్యంత దారుణమని పలువురు మండిపడుతున్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని తెలిసిన ఈ పోలీస్‌అధికారి ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడడం ఎంతవరకు సబబుఅని పలువురు ప్రశ్నిస్తున్నారు. నేరానికి పాల్పడి అనతంరం తప్పించుకు తిరుగుతూ న్యాయాన్ని ధనంతో కొనగలమనే ధైర్యంలో ఇటువంటి కార్యక్రమాలను చేస్తున్నారని, దీనివలన పోలీస్ వ్యవస్థకే తీరని మచ్చని పలు ప్రజాసంఘాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. పోలీస్ అంటేనే భయపడవలసి వస్తుందని వాపోతున్నారు. మొదటి నుంచి చెడును ప్రొత్సహిస్తున్న రవిబాబును ఉన్నతాధికారులు గుర్తించారా?లేక గుర్తించి ఇంకాప్రోత్యహించారా? అనే అనుమానాలు బలంగా వినిబడుతున్నాయి. బాధితురాలు పద్మలత గత సం. తనకు న్యాయం చేయాలని ఏసీపీ రవిబాబుపై రాష్ట్ర ఉన్నత పోలీస్‌అధికారి డిజిపికి ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంవలన రెండు హత్యలకు ప్రధాన నిందుతుడుగా నేడు మాజీ ఏసిపి రవిబాబు సమాజం ముందు సిగ్గుతో తలదించుకొనే పరిస్థితి నెలకొందని, పోలీస్ వృత్తిలో కొనసాగుతున్న రవిబాబుకు అదే పోలీసులు చేతులకు బేడీలు వేసే పరిస్థితి దాపురించిందని పలు ప్రజాసంఘాలు మండిపడు తున్నాయి.

ఇటువంటి వ్యక్తి వలన నిజాయితీ గల పోలీసులు తలదించుకునే పరిస్థితి నెలకొందని పలువురు వాపోయారు. ఇప్పటికైనా అటువంటి పోలీసులను వ్యవహార శైలిపై నిఘా పెట్టి,పోలీస్ వ్యవస్థపై గౌరవం, నమ్మకం కల్గించే విధంగా పోలీస్ ఉన్నతాధికారులు వ్యవహరిరంచాలని పలువురు కోరుతున్నారు.

# ఏయూ రెక్టార్‌గా ఆచార్య కె.గాయత్రిదేవి

## పాలక మండలి సమావేశంలో నిర్ణయం



ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం నూతన రెక్టార్‌గా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, సంస్కృత విభాగ ఆచార్యురాలు ఆచార్య కె.గాయత్రీ దేవి నియమితులయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన పాలక మండలి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశ వివరాలు వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు వెల్లడించారు. నాన్‌టీచింగ్ బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీని తాజాగా నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని నిర్ణయించారు. వర్సిటీలో 400మీటర్ల జాతీయ పతాకాన్ని నిర్మించడానికి పాలక మండలి అనుమతించింది. అదే విధంగా 85వ స్నాతకోత్సవాన్ని డిసెంబర్-జనవరి మాసాలలో నిర్వహించాలని నిర్ణయించారు. రిజిస్ట్రార్, మరో ముగ్గురు ప్రిన్సిపాల్స్‌కు నూతనంగా కార్లు కొనుగోలు చేయడానికి నిర్ణయించారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్న విద్యా విభాగం, ఐఎఎస్ఇ విభాగాలను మిళితం చేస్తూ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సిఎఎస్ ఇంటర్వ్యూలు జరిపిన వారికి పదోన్నతలు మంజూరు చేస్తూ పాలక మండలి నిర్ణయించింది. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జిఓ 167, రెండు నివేదికలపై చర్చించారు. జిఓలో పేర్కొన్న 10 అంశాలపై సబ్ కమిటీలను నియమించాలని నిర్ణయించారు. ఈ కమిటీల నిర్ణయం ఆధారంగా తదుపరి పాలక మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటారు. దీనితో పాటు త్వరలో కొందరు డీన్‌లను మార్పు చేయాలని నిర్ణయించారు.సమావేశంలో వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి పాండా దాస్, పాకల మండలి సభ్యులు ఆచార్య సురేష్ చిట్టినేని, ఎన్.బాబయ్య, జి.శశిభూషణ రావు, కె.గాయత్రీ దేవి, ఎం.ప్రసాదరావు, డాక్టర్ పి.సోమనాథ రావు, డాక్టర్ ఎస్. విజయ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పంచరాత్రి మహోత్సవాలు ప్రారంభం



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

యలమంచి రూరల్ : యలమంచిలి పట్ట ణంలో గల శ్రీభూలోకమాంబ, దిమిలిరోడ్డు పాతవీధిలోని వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పంచ రాత్రి మహోత్సవాలు దీపావళి రోజున ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 10.30గంటల కు రెండు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ కమిటీ చైర్మన్ ఆడారి తులసీరావు, స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జెడ్పీచైర్మన్ లాలం భవానీ భాస్కర్, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఆనందకుమార్ ఉత్సవాలను లాంఛనంగా ప్రారం భించారు.

ఈ ఉత్సవాలు దీపావళి నుంచి నాగులచవితి వరకు జరుగుతాయి. ఈ సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సిఐ విజయనాథ్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆంధ్ర చైతన్యపార్టీ కార్యాలయం ప్రారంభం

విశాఖపట్నం: అగ్రనాయకులతో నడుస్తున్న ధన రాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా వుందని ప్రొఫెసర్ కెఎస్.చలం అన్నారు. ఆంధ్ర చైతన్యపార్టీ కార్యాలయం శుక్రవారం వెంకోజీపాలెంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కెఎస్.చలంతో పాటు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలో లక్షలు సంపాదించే ఉద్యోగం వదిలి, పుట్టిన గడ్డకు ఏమైనా చేయాలన్న ఉద్దేశ్యంతో కంటుభుక్త రామానాయుడు ఈ ఆంధ్ర చైతన్య పార్టీని ప్రారంభించారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు 92 శాతం వున్నా రాజకీయాలు మాత్రం ఉన్నత వర్గాలే చేస్తున్నాయన్నారు. ఓట్లు మనవి, ఆధిపత్యం వారివి అని ఎద్దేవా చేశారు. ఈ పార్టీ మరింత విస్తృతించి ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పార్టీ అధ్యక్షుడు కంటుభుక్త రామానాయుడు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన వర్గాల వారికి రాజకీయ ప్రాధాన్యం కల్పించేందుకు పార్టీని ఆవిర్భవించిందన్నారు.

ఈ కార్యక్రమంలో డా.శ్రీనువాసు, కంటుభుక్త సునీత, పోలుబోతు విజయ, పెంటకోట రవి, కనకల జగన్నాధం, ఫక్కి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను ఆదుకుంటున్న చంద్రన్న బీమా



మాడుగుల : పేద, మద్యతరగతి ప్రజలను ఆదుకోవడానికే తెలుగుదేశం ప్రభుత్వం చంద్రన్న భీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని మాడుగుల టిడిపి నియాజకవర్గ ఇన్‌చార్జి గవిరెడ్డి రామానాయుడు పేర్కోన్నారు. శుక్రవారం ఆయన మండలంలో వీరవిల్లి అగ్రహారం గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం జ్వరంతో చనిపోయిన సుంక దేవి కుటుంబ సభ్యులను పరామర్శించి చంద్రన్న భీమా పథకం పరిహారం 2లక్షలకు సంబంధించి మొదటి విడతగా రూ.5000లను అందించారు. మిగతా సోమ్మును బ్యాంక్ అకౌంటుకు జమచేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రతీ ఒకరు టిడిపి ప్రవేశపెట్టిన చంద్రన్న బీమాలో సభ్యులుగా ఉండాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో మండల టిడిపి అద్యక్షులు మజ్జి రామారావు,అద్దిపల్లి జగ్గారావు, ఎంపిపి ఓంద్రు గంగమ్మ కృష్ణ, సర్పంచ్ షేక్ బీబీ,ఉపసర్పంచ్ దాడి రాజేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# వరిలో అధికంగా దోమపోటు తెగులు

## వ్యవసాయాధికారిణి హేమ



మాకవరపాలెం ; మాకవరపాలెం మండలంలోని సుమారు 500 ఎకరాల్లోని వరి పంటకు దోమపోటు తెగులు వ్యాప్తిచెంది ఉందని మండల వ్యవసాయాధికారిణి హేమ అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దోమపోటు కు గోధుమ రంగులోని దోమ పంట మొదల్లకు ఆశించి పంట మొత్తాన్ని ఎరుపు వర్ణంలోని మారుస్తుందన్నారు. రైతులు గమనించకుంటే వచ్చిన వారం రోజుల్లో పంట మొత్తానికి వ్యాప్తిచెంది పంటను నాశనం చేస్తుందన్నారు. దీని నివారణకు బుప్రోఫెజిన్ లేదా ఎసిఫేట్ మందును వారంలో రెండు సార్లు పిచికారి చేయా న్నారు. యూరియా ఎరువు వాడకాన్ని తక్షణమే తగ్గించి, పొలం నీరు లేకుండా చూసు కోవాన్నారు. గాలి తగిలేటట్లు పాయలు తీసుకోవాలన్నారు.

# గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు

## డివిజనల్ అటవీ అధికారి జి.శేఖర్‌బాబు



మాట్లాడుతున్న నర్సీపట్నం డిఎఫ్ఒ శేఖర్‌బాబు

నర్సీపట్నం : ఏజెన్సీలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు నర్సీపట్నం డివిజనల్ అటవీ అధికారి జి.శేఖర్‌బాబు తెలియజేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అటవీ, రెవెన్యూ, ఆబ్కారీ, పోలీసుశాఖల సమన్వయంతో నాలుగు నెలలో ఏజెన్సీ ప్రాంతంలో ఏ స్థాయిలోనూ గంజాయి లేకుండా నిర్మూలించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ నుండవి జనవరి వరకు స్పెషల్ ఆపరేషన్ ఉంటుందని, దీనికై ప్రత్యేక బృందాలు, ఇంటిలిజెన్స్ బృందాలను రూపాందామని చెప్పారు. నర్సీపట్నం అటవీశాఖ పరిధిలో 2లక్షల 30వేల హెక్టార్ల అటవీ సాగు ఉందని దానిలో ముఖ్యంగా గూడెంకొత్తవీధి, కొంత వరకు చింతపల్లి ప్రాంతాల్లో ఎక్కువగా గంజాయి సాగవుతున్నట్లు గమనించామన్నారు. వివిధ శాఖల సమన్వయంతో సాగును గుర్తించి నాశనం చేయడం, వారిపై కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. ఆర్వోఎఫ్ ఆర్ పట్టా భూములలో గంజాయి సాగు చేస్తే తక్షణం పట్టా రద్దు చేస్తామన్నారు. దీనిపై అటవీ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ పరిధిలో 52 బీట్లు ఉన్నాయని, సంబంధిత బీట్ అధికారి వారి బీట్‌లలో గంజాయి సాగును గురిస్తామన్నారు. గంజాయి రవాణాను గుర్తించేందుకు ప్రస్తుతం 7 చెక్‌పోస్టులు పని చేస్తున్నాయన్నారు. సమీకృత తనిఖీ విభాగాలను ఏర్పాటు చేస్తున్నామన్నాని, రెండు సంచార బృందాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత నెలలో పాడేరు పరిధిలో 350 ఎకరాలలో గంజాయి నాశనం చేశారని, అందులో 110 ఎకరాలు రెవెన్యూ భూమి కాగా 250 ఎకరాలు రిజర్వు ఫారెస్టుగా ఆయన తెలిపారు. గంజాయి అటవీ ప్రాంతంలో కొండ కోనల మధ్య లోతట్టు ప్రాంతాల్లో రహస్యంగా సాగు చేస్తున్నారని, వాటిని గుర్తించేందుకు ఎక్కువ సమయం పడుతుందని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఈ సమావేశంలో చింతపల్లి సబ్ డిఎఫ్ఒ వినోద్‌కుమార్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ చక్రవర్తి, రేంజ్ అధికారి బివి.రమణ పాల్గొన్నారు.

### ఆశ్రమ పాఠశాలల్లో

# రక్షిత నీరు కరువు

కొయ్యూరు : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు మూలకు చేరాయి. దీంతో విద్యార్థులకు సురక్షిత నీరు కరువవుతోంది. గత్యంతరం లేక కలుషిత నీటినే తాగుతూ వారు రోగాల బారిన పడుతున్నారు. అయినప్పటికీ అధికారులు ఏమాత్రం చలనం రాకపోవగడం విచారకరం. ఏజెన్సీలోని 11 మండలాల్లో 122 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. 2008 నుంచి 2013 వరకు సుమారు 71 పాఠశాలల్లో సురక్షిత తాగునీరు సరఫరా కోసం ప్రభుత్వం దశల వారీగా ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేసింది. ఒక్కో ప్లాంటుకు సుమారు రూ.2లక్షలు వెచ్చించింది. అయితే వీటి నిర్వహణ విషయంలో పర్యవేక్షణ కొరవడటంతో ప్లాంట్లు ఉన్నా సురక్షిత నీరు విద్యార్థులకు అందటం లేదు. కొన్ని ఆశ్రమ పాఠశాలల్లో నెలల వ్యవధిలో ఆర్వో ప్లాంట్లు మూలకు చేరాయి. ప్రస్తుతం 71 ప్లాంట్లలో 19 మాత్రమే పని చేస్తున్నట్లు సమాచారం. అవి కూడా ఎప్పటికప్పుడు మొరాయిస్తున్నాయని తెలిసింది. మిగిలిన 52 పాంట్లు సంవత్సరాలు తరబడి నిరుపయోగంగా ఉన్నాయి.

# బకాయిలు చెల్లించిన రైతులకు రుణాలు

## వైడిపేట ఎస్‌బిఐ మేనేజర్ శ్రీనివాసులరెడ్డి


నాతవరం : గతంలో బ్యాంకులో తీసుకున్న రుణాల బకాయిలు లేకుండా చెల్లించిన వారందరికీ మళ్లీ యుద్ధ ప్రతిపాదికన రుణాలు ఇస్తామని వైడిపేట స్టేట్‌బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. రుణమాఫీ అయిన రైతులంతా తమ ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంటు బుక్ జెరాక్స్, రుణమాఫీ బాండ్లు జిరాక్స్ కాపీలను బ్యాంకులో అందజేయాలని సూచించారు. ప్రభుత్వం గతంలో రుణమాఫీ చేసిన లబ్ధిదారులకు మూడో విడత మాఫీ అయిన సొమ్మును జమ చేయడానికి వీటిని విధిగా ఇవ్వాలన్నారు. వీటిని ఒక్కొక్కరిగా కాకుండా పంచాయతీల వారీగా తీసుకొస్తే తమకూ వీలుగా ఉంటుందని ఈ మేరకు గ్రామ సర్పంచ్‌లకు ఇప్పటికే సూచనలు చేశామని తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులంతా గ్రహించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

### ఉపాధి హామీ పథకంలో

# రూ.7.64 కోట్లు దుర్వినియోగం

రావికమతం : ఉపాధి హామీ పథకంలోని ఎనిమిది సంవత్సరాల్లో చేపట్టిన పనుల్లో రూ.7.64లక్షలు దుర్వినియోగం అయ్యాయని సామాజిక తనిఖీల్లో వెల్లడైందని పథకం జిల్లా నిఘా విభాగ అధికారి చంద్రకళ తెలిపారు. ఈ మేరకు ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2008 నుంచి ఇంత వరకు జిల్లాలో 2,826 కోట్లతో వివిధ పనులు పూర్తి చేశామన్నారు. ఈ నిధులపై నిర్వహించిన సామాజిక తనిఖీలో రూ.7.64కోట్లు దుర్వినియోగం అయ్యాయని తేలిందన్నారు. వీటిలో రూ.2కోట్ల 64లక్షల 39వేలు తిరిగి వసూలు చేయగలిగామన్నారు. ఇందుకు సంబంధించి 8వేల మంది సిబ్బంది ఆరోపణలు ఎదుర్కొనగా వీరిలో 3401 మందిని తొలగించామన్నారు.

# ఘనంగా దీపావళి పండుగ



దీపావళి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నంలో దీపావళి పండుగను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. హిందువులు ఈ పండుగను సాంప్రదాయకరంగా జరుపుకోవడం ఆనవాయితీ. నర్సీపట్నం మున్సిపాలిటీలో రామారావుపేట, కొత్తవీధి, పెదబొడ్డేపల్లి, వెంకునాయుడుపేట తదితర ప్రాంతాల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అయితే తుపాన్‌ల కారణంగా పండగ వేడుక లకు ఆటంకం ఏర్పడుతుందని అంతా భావించినప్పటికీ ఎటువంటి వర్షం కురవకపోవడంతో చిన్నా పెద్ద, ముసలివాళ్లనే తేడా లేకుండా అందరూ టపాసులు పేల్చుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# వైయస్‌ఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట



కరపత్రాలను పంపిణి చేస్తున్న నియోజక వర్గం సమన్వయకర్తలు

మాధవధార : మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయంలో మహిళాలకు పెద్ద పీటా వేసారని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్తలు సనపల చంద్రమౌళి, సత్తిరామకృష్ణరెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్‌లు అన్నారు. శుక్రవారం 34వ వార్డు కైలాసపురంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త సనపల చంద్రమౌళి మాట్లాడుతూ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి హయంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. మహిళాలకు అనేక పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం మహిళాలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని అన్నారు. పథకాల పేరిట ప్రజలకు అన్యాయం చేస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ముద్రించిన కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అళ్ళ గణేష్, పామేటి బాబ్జీ, హరిపట్నాయక్, పైడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నర్సీపట్నం : మున్సిపాలిటీలోని బలిఘట్టం ఉత్తరవాహిని వద్ద నూతనంగా నిర్మించిన సత్యనారాయణస్వామి ఆలయం సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌ను నూతనంగా ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ తాగునీటి విభాగం జేఈ శ్రీహరి తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తాగునీటి సరఫరా దృష్ట్యా ఎక్కడా ఎటువంటి విద్యుత్ ఆటంకాలు లేకుండా ఈ ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేశామన్నారు. మరమ్మత్తులకు గురికావడంతో దాని స్థానంలో ఈ నూతన ట్రాన్స్‌పోర్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# సమర్ధవంతంగా రికార్డుల స్వచ్ఛీకరణ

## రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సూర్యారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యారావు

నర్సీపట్నం : రెవెన్యూశాఖ తలపెట్టిన భూమి రికార్డుల స్వచ్ఛీకరణను సమర్ధవంతంగా నిర్వహించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీవో) కె.సూర్యారావు సర్వేయర్లు, గ్రామ సహాయకులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులకు నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా రెవెన్యూ రికార్డులలో తప్పుగా నమోదవడం లేదా పొరపాట్లు జరిగాయని వాటిని క్షేత్ర స్థాయిలో భౌతికంగా పరిశీలించి సరి చేసేందుకే స్వచ్ఛీకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ముందుగా అడంగల్ ప్రకారం భూమిపై ఉన్న వాస్తవ పరిస్థితిని నమోదు చేయాలన్నారు. భూమి సర్వే నంబరు, ఖాతా నెంబరు సరి చూసి, సరిహద్దులను నిర్దేశించిన తరువాత ఎవరి పేరున నమోదై ఉన్నది, ఎవరి ఆధీనంలో ఉన్నది, వారసులు, హక్కుదారులు, కొనుగోలుదారులు లేదా ఆక్రమణదారులై ఉన్నారా అన్నది రికార్డు చేయాలన్నారు. అమ్మిన వారు, కొనుగోలు చేసినవారు, ఏమైనా గొడవలు ఉన్నాయా సమస్యలున్నాయా అన్నది కూడా పరిశీలించి సమస్యను గుర్తించి రికార్డు చేయాలన్నారు. జిరాయితీ, ఇనాం, స్వాధీనం, అస్వాధీనం డిపట్టా మొదలైనవి గుర్తించాలాన్నరు. వీటన్నింటికి వీఆర్వో ముందుగా చట్టబద్ధమైన అవగాహన కలిగించుకోవాలన్నారు. రికార్డు చేస్తున్న విషయాలపైన, స్వచ్ఛీకరణ పైనా రైతులకు అవగాహన కల్పించాలని, అనవసర రాద్ధాంతాలకు, అనుమానాలకు తావివ్వరాదన్నారు. చేసే పనిని పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. పట్టాదారు పాసు పుస్తకం ప్రకారం ఖాతా నెంబరు, విస్తీర్ణం, సర్వే నెంబరు సరిపోల్చి నమోదు చేయాలని, తేడా ఉన్నట్లయితే సదరు విషయాన్ని కూడా రికార్డు చేయాలన్నారు. పురోని ఉన్నప్పటికీ రికార్డుల్లో భూమి ఎవరి పేరున ఉన్నది, అనుభవదారు పేరు తప్పక నమోదు చేయాలన్నారు. డిపట్టా రికార్డు కాకపోతే ఫిర్యాదను స్వీకరించాలన్నారు. పట్టాదారు, వారసులు కాకుండా వేరే వారు కొన్నట్లయితే చెల్లదని గుర్తించాలన్నారు. ఒకటి కంటే ఎక్కువ ఖాతాలుంటే మొదటి ఖాతానే నమోదు చేయాలన్నారు. ఆధార్ నంబరును భౌతికంగా గుర్తించి నమోదు చేయాలన్నారు. ఖానా నంబర్లు వేరుగా ఉండటం, నోషనల్ నంబర్లు మొదలైనవి, భూమి స్వభావం మెట్టు, పల్లం, ఇనాం, అనాధీనం, రైత్వారీ పట్టా, డిపట్టా మొదలైనవి నమోదు చేయాలన్నారు. అందుబాటులో ఉన్న సమాచారాన్ని ముందుగానే నమోదు చేసుకొని భూమి పైకి వెళ్లినప్పుడు భౌతిక పరిశీలనతో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం వీఆర్వో సందేహాలను నివృతి చేశారు. ఈ సమావేబూశంలో పరిపాలానాధికారి ప్రకాశరావు, డివిజనల్ సర్వేయరు ఎంఆర్‌పి బాబు, డివిజన్‌లోని పది మండలాల తహసీల్దార్లు వివి.రమణ, అంబేద్కర్, పి.అప్పలనాయుడు, పాండురంగారెడ్డి, సిద్దయ్య, రాణిఅమ్మాజి, తారకేశ్వరి, పడాలు, కనకారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

కర్నూలు : ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా వ్యవహరించేందుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ రామాంజనేయులు ఆదేశించారు. ఆయన అమరావతి నుంచి జిల్లా పంచాయతీ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కర్నూలు నుంచి డీపీవో బి.పార్వతి, వీరభద్రప్ప పాల్గొన్నారు. ప్రతి ఈవోఆర్డీ సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మలేరియా, డెంగీ కేసుల నమోదుపై ఆరా తీయాలని ఆదేశించారు.

రేషన్‌కార్డు పడిపోయినది

యానాం యుకెబి నగర్‌కు చెందిన విత్తనాల గంగాధరరావు, S/o. వెంకన్న (లేటు)కు చెందిన రెషన్‌కార్డు నెంబర్ 006297 పడిపోయింది. ఈ నెల 13వ తేదీన యుకెబి నగర్ నుండి ఆఫీసు నిమిత్తం యానాం వస్తుండగా కనకాలపేట ఏటి గట్టు రోడ్డు మార్గంలో పడిపోయింది. ఇది ఎవరికైనా దొరికన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాం.

విత్తనాల గంగాధర్‌రావు,
S/o. వెంకన్న (లేటు)
డోర్‌నెంబర్ 9-2-161,
యుకెబి నగర్, 9వవీధి,
యానాం.
సెల్ నెంబర్ :9959215440, 9492115186

# నవంబరులో ప్రత్తి కొనుగోలుకు ఏర్పాట్లు : జాయింట్ కలెక్టర్ శ్రీకేశ్ లఠ్కర్

## ప్రత్తి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం



విజయనగరం : ప్రత్తి పండించే రైతుకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా జిల్లాలో నవంబరు నుండి ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్టు జాయింట్ కలెక్టర్ శ్రీకేశ్ బి.లఠ్కర్ చెప్పారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సాలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో దీనిని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఈ ఏడాది ప్రత్తి పంట దెబ్బతిన్నట్టు తెలుస్తోందని, అందువల్ల ప్రత్తికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే మంచి ధర లభిస్తుందని ఆశిస్తున్నామని, ఏదైనా కారణాల వల్ల తగిన మద్దతు ధర లభించనట్లయితే ప్రత్తి కొనుగోలు కేంద్రం ద్వారా ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులకు మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. పొడవుపింజ రకం గల ప్రత్తికి క్వింటాలుకు రూ.4320 గా ప్రభుత్వం మద్దతు ధరను నిర్ణయించిందన్నారు. దీనిలో 8శాతం వరకు తేమను అనుమతిస్తారని పేర్కొన్నారు. ఆపై ఎక్కువగా తేమ అధికంగా వున్న ప్రత్తికి ప్రతి ఒక్క శాతంకు రూ.43.20 వంతున ధరను తగ్గిస్తారని, ఈ విధంగా 12శాతం వరకు తేమ గల ప్రత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 12శాతంకు మించి ప్రత్తిలో తేమ శాతం ఉన్నట్లయితే ఆ ప్రత్తిని తిరస్కరిస్తారని తెలిపారు. ప్రత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై నవంబరు 1వ తేదీ నుండి రైతుల్లో ప్రచారం నిర్వహించాలని మార్కెటింగ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. 2017-18 ఖరీఫ్ మార్కెటింగ్ సీజనుకు సంబంధించి ప్రత్తి కొనుగోళ్లు ప్రారంభమై నందున జిల్లాలో ప్రత్తి కొనుగోలు ఏర్పాట్లపై చర్చిం చేందుకు జాయింట్ కలెక్టర్ శ్రీకేశ్ లఠ్కర్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ కార్యా లయంలో ఒక సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఈ ఏడాది 11,994 హెక్టార్లలో ప్రత్తి పండిస్తున్నారని, 19వేల మెట్రిక్ టన్నుల ప్రత్తి దిగుబడి వుంటుందని అంచనా వేశామని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.లీలావతి తెలిపారు. గత ఏడాది ప్రభుత్వం ప్రకటించిన ధర కంటే బహిరంగం మార్కెట్‌లో ప్రత్తికి మంచి ధర లభించినందువల్ల ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించ లేదని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఏ.డి. బి.శ్రీనివాసరావు వివరించారు. జిల్లాలో రామభద్రపురం వంద నంది కాటన్ జిన్నింగ్ మిల్ పేరుతో ఒకే పరిశ్రమ వుందని, అక్కడికే యీ ప్రత్తిని తరలించాల్సి వుందన్నారు. ఈ ఏడాది కూడా మార్కెట్‌లో ధరను పరిశీలించిన తర్వాత ప్రభుత్వం ప్రకటించిన ధర కంటే తక్కువ ధర వస్తేనే కొనుగోలు కేంద్రం తెరవాలని జాయింట్ కలెక్టర్ చెప్పారు. ప్రత్తిలో తేమ ఎక్కువగా వుండే అవకాశం వుందని, దీనివల్ల నాణ్యత దెబ్బతింటుందని అలా జరిగిన పక్షంలో అధిక ధర చెల్లించడం సాధ్యం కాదని ప్రత్తి కొనుగోలు దారులు వివరించారు. తేమ అధికంగా వున్న ప్రత్తిని, తేమ లేని ప్రత్తిని రైతులు కలిపి విక్రయిస్తున్నారని, అందువల్ల ధర నిర్ణయించడంలో ఇబ్బందులు వస్తున్నట్టు వారు చెప్పారు. ప్రత్తి కొనుగోలు కేంద్రం వద్ద అగ్నిప్రమాదాల నుండి రక్షణకు ఏర్పాట్లు చేయాలని అగ్నిమాపక శాఖను ఆదేశించారు. కొనుగోలు కేంద్రానికి ఒకేసారి అధిక సంఖ్యలో రైతులు విక్రయించేందుకు తరలివస్తే అందుకు తగ్గ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను కోరారు.సమావేశంలో ఉప రవాణా కమిషనర్ కృష్ణవేణి, అగ్నిమాపక అధికారి దిలీప్‌కుమార్, వాహన తనిఖీ అధికారి మురళీకృష్ణ, పోలీసు అధికారులు, ప్రత్తి కొనుగోలుదారుల ప్రతినిదులు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 294 / 2016**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Anakapalli Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. V.Manmadha Rao & Others ...Opponents**

**OP 4 : Kimudu Ganeswara Naidu, S/o.Baburao Naidu, Hindu, Aged 38 years, R/o. Pedakodapalli (Village & Post), Near Water Tank, Pedabayalu (Mandal), Visakhapatnam (District).**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able toanswer all material questions relating to the above Dispute on **13-11-2017 at 10.30 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 13-11-2017**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.RATNA KUMARI,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

# అమలాపురం ఇన్‌చార్జి ఆర్‌డిఓగా సాయికాంత్ వర్మ



అమలాపురం,: అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్‌కుమార్ బదీలీ కావడంతో ఆయన స్దానంలో ఇన్‌చార్జి ఆర్‌డిఓగా రాజమండ్రి సబ్-కలెక్టర్ సియం.సాయి కాంత్ వర్మను ప్రభుత్వం నియమించింది.ఈమేరకు శుక్రవారం సాయికాంత్ వర్మ అమలాపురం కార్యలయంలో ఇన్‌చార్జిగా ఆర్‌డిఓ పూర్తి అదనపు బాద్యతలు చేపట్టారు.తాను అమాపురం ఆర్‌డిఓగా వారంలో రెండు,మూడు రోజులు ప్రజలకు అందుబాటులో వుంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇన్‌చార్జి ఆర్‌డిఓగా బాధ్యతలు స్వకరించిన వెంటనే ఆర్‌డిఓ కార్యలయ సిబ్బందితో సాయికాంత్‌వర్మ సమావేశమయ్యారు. అనంతరం డివిజన్‌లోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ది అదికారులు మండల తాహాశీల్దారులు తో ఇన్‌చార్జి ఆర్‌డిఓ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# నేడు సాటిలైట్ బ్రాంచి ప్రారంబోత్సవం

విశాఖపట్నం : 21వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు ఎస్‌బిఐ ప్రక్కన అక్కయపాలెం మెయిన్ రోడ్డు వద్ద విశాఖపట్నం సాటిలైట్ బ్రాంచి ప్రారంబోత్సవ కార్యక్రమం జరుగుతున్నట్లు డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణా కోఅపరేటివ్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ వెల్లంకి బానుమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రహదారులు భవనాల శాఖ మాత్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు హాజరుతారన్నారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్యన శాసన సభ్యులు టి. విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, ఎపి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఎండి డాక్టర్ ఎం పద్మ, ఐఎఎస్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు హాజరౌతారని భానుమూర్తి తెలిపారు.

# కోస్టల్ చైర్మన్ యానాంలో పర్యటన



యానాం : కోస్టల్ ఇండియా డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు సిఇఒ డాక్టర్ జివి ఆర్ శాస్త్రి శర్మ యానాం తీరప్రాంతాల్లో పర్యటించారు. శుక్రవారం మధ్యాహ్నం దరియాలతిప్ప ఫిషర్‌మేన్ కోపరేటివ్ మాజీ అధ్యక్షులు, మదర్‌థెరిసా ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత మల్లాడి సత్తిబాబు ఆహ్వానం మేరకు యానాంలో పర్యటించారు. తీరప్రాంతాలలోని ప్రైవేట్ సంస్థలు ముందుకు వస్తే పోర్టులు, యాషరీషులు, కోల్డ్ స్టోరేజ్ పరిశ్రమల ఏర్పాటకు కేంద్రం అనుమతి ఇవ్వనుందని ఆయన తెలిపారు. ప్రైవేట్ సంస్థలు సుమారు 200 ఎకరాల భూములను ఏర్పాటుచేసుకోగలిగితే పరిశ్రమలకు అయ్యే పెట్టుబడులకోరకు కేంద్రం అనుమతులు ఇచ్చేలా తాము సిఫార్సుచేస్తామన్నారు. తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలిగే అవకాశం ఉందన్నారు. గోదావరి వెంబడి ఉన్న ఈ ప్రాంతాలు వ్యాపారాలకు అనువుగా ఉందన్నారు. దరియాలతిప్ప, సవిత్రినగర్, యానాం ప్రాంతాలను పరిశీలించారు. ఈయన వెంట పలువురు భీమవరం, తుని, రామ చంద్రవరానికి చెందిన ప్రముఖులు ఉన్నారు.

# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం అమ్మవారికి ముల మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు. అనంతరం సుగంధ ద్రవ్యాలను హోమ గుండంలో వేసారు. పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఈరంకి జగన్నాధరావు ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేసారు.

# 498ఎ" కేసు కొట్టివేత

అమలాపురం : అమలాపురం పట్టణానికి చెందిన గేదెల శ్రీశ్రావణి తన భర్త శ్రీనివాస్,అతని తల్లి తండ్రులులపై 489ఎ కేసును కొట్టివేస్తు అమలాపురం ఫస్ట్ క్లాస్, మెజిస్టేట్ పవన్‌కుమార్ తీర్పునిచ్చారు. కేసువివరాలు ఇలా ఉన్నాయి. రాజమండ్రికి చెందిన గేదల శ్రీరాముర్తి కుమారుడు గేదెల శ్రీనివాస్‌రావుకు, అమలాపురానికి చెందిన తిక్కిరెడ్డి సత్యనారాయణ(చంటి) కుమార్తె శ్రీశ్రావణికి 2010 సం..లో వివాహం జరిగింది. వివాహం జరిగిన 6 నెలలలోనె భర్త శ్రీనివాస్ వరకట్నం కోసం వేదిస్తున్నట్లు అమలాపురం టౌన్ పోటీసులకు పిర్యాదుచేసి కేసును పెట్టించినారు.

ఈ కేసును పరిశీలించిన పిదప ఆరోపణలో వాస్తవం లేకపోవడంతో కేసును కొట్టివేస్తు తీర్పు చెప్పారు. ఈ తీర్పుపట్ల ఇలాంటి తప్పుడు 498ఎ కేసులలో బాదితులు అయిన కొంతమంది కోర్టు ప్రాంగణంలో హర్షం వ్యక్తం చేసారు.

ఈకేసులో నిందితుల తరపు న్యాయ వాదులుగా రాజమండ్రి కి చెందిన న్యాయవాధి ఎస్.ఆనంద వేలు, నాయన సీతారామ్‌లు వాధించారు.

# రావులపాలెంలో జర్నలిస్ట్ ఆర్టిస్ట్



రావులపాలెం : రావులపాలెంకు చెందిన గుత్తుల శ్రీనివాస్ తన కళా నైపుణ్యంతో పలు చిత్రాలకు జీవం పోసి రాష్ట్ర స్థాయిలో ప్రముఖుల మన్ననలు పొందడమేకాక అనేక అవార్డులు కైవసం చేసుకున్నారు. వృత్తి రీత్యా జర్నలిస్టు అయినప్పటికి చిన్న నాటినుండి చిత్రలేఖనంపై మక్కువతో నేటికి కేన్వాస్‌పై పొట్రేట్స్ వేయడం శ్రీనివాస్ ప్రత్యేకత. ఈయన ప్రముఖుల చిత్రాలు గీసి వారికి బహూకరించడం హాబీగా మారింది. అదే విధంగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం కుమార్తె చిత్రపటాన్ని జీవం ఉట్టిపడేలా చిత్రించి సుబ్రహ్మణ్యం దంపతులకు కొత్తపేటలో ఆయన స్వగృహంలో అందజేసారు. ఈ సందర్భముగా రెడ్డి సుబ్రహ్మణ్యం శ్రీనివాస్‌ను అభినందంచారు.

# నోట్ పుస్తాకాలు పంపిణి

అమలాపురం : స్థానిక మండల ప్రజాపరిషత్ ప్రాధమిక పాఠాశాల మెండువారి పేట, అమలాపురం నందు పాఠాశాల విద్యాకమిటి ఛైర్మన్ వై.సుజాత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో స్వర్గీయ మామిడిపల్లి నరసింహం జ్ఞాపకార్ధం వారికుమారులు మామిడిపల్లి రాంబాబు, (రాము) మామిడిపల్లి శ్రీనులు ఎనిమిదివేలు రూపాయలు విలువచేసే నోట్ పుస్తాకాలను, పలకలు, పెన్నులు, క్రేయన్స్ 40 మంది విద్యార్ధులకు ఉచితంగా అందచేసారు. ఈసందర్బంగా పాఠాశాల ప్రధాన ఉపాధ్యయని టి.సీతామహాలక్ష్మీ దాతలకు పాఠాశాల విద్యార్ధుల, వారి తల్లి తండ్రుల తరపున దన్యావాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠాశాల ఉపాధ్యాయులు, ఎస్.ఎం.ఎస్ సభ్యులు విద్యార్ధుల తల్లిదండ్రులులతో పాటు నల్లా చైతన్య, మామిడిపల్లి నర్సింహమూర్తి(నాని) కోటిపల్లి కృష్ణ తదితరలు అధికసంఖ్యలో హాజరైనారు.

# భీమిలిలో ఒకరు ఆత్మహత్య



భీమునిపట్నం : భీమునిపట్నం పాతబస్‌స్టాండ్ దరి గౌడవీదిలో రాజస్థాన్ రాష్ట్రంకు చెందిన చోటాసింగ్ (28) భీమిలిలో బంగారకు మెరుగులు పెట్టెపని చేసుకునేవాడు తను సుమారు రెండు సంవత్సరాల నుండి భీమిలి ఉంటున్నాడు, నిన్న రాత్రి అతని రూమ్‌లో నవాసారం అనే కెమికల్ పౌడర్ తిని అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు స్థానికులు అతనని చూసి 108కి సమాచాచం ఇచ్చారు. 108లో విశాఖపట్నం తీసుకొని వెళుతుండగా మార్గం మద్యలో మృతి చెందాడు. భీమిలి సిఐ బాలసూర్యారావు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

# భక్తి శ్రద్ధలతో పూజలు

యానాం : కార్తిక మాసం పర్యదినాన్ని పురస్కరించుకొని వివిధ దేవాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున నుండి కార్తిక మాసం ప్రారంభం కావడంతో వేలాదిమంది భక్తులు గోదావరిలో శివంబాతం చుట్టూ జల్లుకట్టు నీటిలో పుణ్యస్నానాలు ఆచరించి వివిధ దేవాలయల వద్ద బారులతీరి పూజలు నిర్వహించారు. వేలాది మంది మహిళా భక్తులతో రాజీవ్‌గాంధీ బీచ్ జనసందోహంతో నిండిపోయింది. శివాలయం, కనకదుర్గమ్మ దేవాలయాలు, పిల్లారాయ, వేంకటేశ్వరస్వామి, మహలక్ష్మమ్మ, సత్యసాయి దేవాలయాల వద్ద పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానకమిటీ ఆధ్వర్యంలో, పలుస్వచ్ఛంద సంస్థలు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు ఎటువంటి సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ఉచిత హౌమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం : భీమిలి చిన్నబజార్‌లో గల కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 22వ తేదీ ఆదివారం ఉచిత హౌమియో మెడికల్ క్యాంపు ఉదయం 9 నుండి ఉచితంగా పరీక్షలుచేసి మందులు పంపిణీ చేస్తామని చైర్మన్ కమ్ మేనేజింగ్ ట్రస్టి కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి తెలిపారు

## హిందీ పరీక్షలలో 374 మంది ఉత్తీర్ణత

భీమునిపట్నం : ఆదర్శహిందీ ప్రమీమండలిలో ఉచిత శిక్షణ పొందిన 374 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులు ఆయ్యారని ఆ సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు కెఎస్‌ఆర్ కృష్ణారావు తెలిపారు. సెప్టెంబర్‌లో దక్షిణ భారత హిందీ ప్రచార సభ చెన్నై నిర్వహించిన పరీక్షల్లో తమ సంస్థలో శిక్షణ పొందిన అభ్యర్థులలో హిందీ పరిచయ్‌లో 90 మంది, ప్రాథమికలో 106 మంది, మద్యమలో 60, రాష్ట్రభాషలో 19 మంది, ప్రవేశికలో 30 మంది ఉత్తీర్ణులయ్యారని ఆయన వివరించారు. ఈ ఉచిత శిక్షణ తరగతులలో చేరేందుకు ఆశక్తి ఉన్నవారు 8985647419 లేదా 08933229449కు ఫోన్ నెంర్లకు సంప్రతించవచ్చని అన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం

పెద్దాపురం : అభివృద్ధి సంక్షేమం టిడిపి ప్రభుత్వ లక్ష్యమని హొంమంత్రి చినరాజప్ప అన్నారు. బుధవారం మండలంలోగల గోరింట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పంచాయతీ భవనం, సిసి రోడ్లు ప్రారంభించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం, సామర్లకోట, ఎఎంసి చైర్మన్ ముత్యాల వీరభద్రరావు, పాలకుర్తి శ్రీనివాసాచార్యులు, ఎంపిపి గుడాల రమేష్, జడ్‌పిటిసి సుందరపల్లి శివనాగరాజు, ఆత్మా చైర్మన్ కలకపల్లి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

పెద్దాపురం : నయన ఐ కేర్ మరియు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ పెద్దాపురం వారి సంయుక్త ఆధ్వర్యంలో 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత వైద్య శిబిరం లెమ్యుస్కూల్ (శివాలయం వీధిలో) పెద్దాపురంలోనందు వైద్య పరీక్షలు నిర్వహించబడునని పెద్దాపురం పెన్షనర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ సెక్రటరీ తెలిపారు.

# ప్రస్తుతం ఊపిరి పీల్చుకున్న రైతాంగం

ఆలమూరు : మండలంలో వరిపంట ప్రస్తుతం ఈనిక దశలో కొంత, గింజ గట్టిపడే దశలో కొంత వుంది. ఇలాంటి పరిస్థితులలో గత నాలుగు రోజులు క్రిందట మంగళవారం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడగా అది పెనుతుఫానుగా మారే అవకాశం వుందని, గురువారం తీరం దాటుతుందని, దీని ప్రభావం తీవ్రంగా వుంటుందని వాతావరణశాఖ హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తం కావటం, రైతులు బెంబేలుపడి పంటను రక్షించుకునే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. యిందులో భాగంగానే పలువురు రైతులు తుఫానుగండం నుండి పంటను గట్టెక్కించాలని ఆయా దేవుళ్ళకు ప్రార్ధించారు.

వాయుగుండంగానే ఒరిస్సా-పశ్చిమబెంగాల్ మధ్య తీరం దాటినట్లు వాతావరణశాఖ ప్రకటన, అలాగే శుక్రవారం ఉదయం కొద్దిపాటి గాలి వీయడం తప్పితే వర్షం ఏమీ పడకపోవటంతో రైతాంగం ప్రస్తుతం కొద్దిపాటి ఊపిరి పీల్చుకున్నారు.

# అయ్యప్ప స్వాములకు 300 పేట్లు వితరణ



భీమునిపట్నం: మండలం లక్ష్మీపురం గ్రామంలోఉన్న అయ్యప్పపీఠంకు భీమిలి ఆంధ్రచైతన్య పార్టీ కార్యాలయంలో ఎసిపి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంతుభుక్త రామానాయుడు 300 ప్లేట్లు స్వాములకు అందచేశారు. ఇందులో ఫౌండేషన్ సభ్యులు వంశీ పృధ్వీ, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# అధికంగా వరి తెగుళ్ళు

తాళ్లరేవు : మండలంలోని వరిచేలుకు అధికంగా తెగుళ్ళు వ్యాప్తిచెందడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట దిగుబడి అఖరిధశలో ఉండగా పొడతెగలు, ఎండు తెగులు వ్యాప్తిచేందడంతో వరి ఎండుగడ్డిలా అయిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు వరి చేలుకు దోమ అధికంగా వ్యాప్తిచెంది ఎన్ని మందులు వాడినా వాటిని నివారించలేక పోతున్నామని దీంతో అందరం తీవ్రంగా నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. వరిచేలు తొలినాళ్ళ నుండి అనేక మందులు వాడినప్పటికి ఆఖరిదశలో ఈ తెగులు రావడం రైతులు కృంగిపోతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం సరైన వర్షాలు లేకపోవడం, అనేక రకాల మందులు వాడటం వలన తెగులు పుట్టుకు వస్తున్నాయని ప్రభుత్వం ఈ తెగులుకు సరియైన మందులు మార్కెట్‌లోకి తీసుకురాకపోతే రైతులకు మిగిలేది ఏమీ ఉండదని రైతులు ఆత్మహత్యలు చేసుకునేస్థాయికి పరిస్థితుల ఏర్పాడుతున్నాయని రైతులను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆర్థికంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

# తిల్లపూడిని పరామర్శించిన మంత్రి మల్లాడి

తాళ్లరేవు : పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు సుంకరపాలెం సామాజిక కార్యకర్త తిల్లపూడి నాగేశ్వరరావును పరామర్శించారు. ఇటీవల తిల్లపూడి నాగేశ్వరరావు తల్లి సత్యవతి మృతిచెందడంతో ఆయన కుటుంబాని మంత్రి మల్లాడి పరామర్శించి ఓదార్చారు జరిగిన పరిస్థితులను అడిగి తెలసుకుకున్నారు. కుటుంబపరంగా అన్ని విధాలుగా అదుకునేందుకు తనవంతు సహాయం అంధిస్తానని బరోసా ఇచ్చారు. సుంకరపాలెంలో అన్ని వర్గాల ప్రజలకు తిల్లపూడి చేస్తున్న సేవలను మరింత ముందుకు తీసుకువెళ్ళాలని హితవు పలికారు. ఇప్పుడు ఎవరికి కష్టమొచ్చినా ముందుండి పనిచేస్తే ప్రజలు అదరిస్తారన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు. తల్లిని కోల్పోయినా మనో ధైర్యతో ముందుకు సాగాలన్నారు. పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలన్నారు. కుటుంబ సభ్యులతో కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని శుభకార్యం జరిగేటప్పుడు అందరితో సహబంతి భోజనం చేస్తానని కుటుంబ సభ్యులకు తెలిపారు. మంత్రి మల్లాడి మా ఇంటికి రావడం మా కుటుంబ సభ్యులకు ఎంతో ఆనందం ఇచ్చిందని తిల్లపూడి విలేఖర్లకు తెలిపారు.

# బీసీ మహాగర్జన బ్రోచర్ అవిష్కరణ



విశాఖపట్నం : ఈ నెల 22వ తేదీన జరగనున్న బిసీల మహాగర్జన బ్రోచర్‌ను విశాఖ జిల్లా ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి. కిషోర్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనువాసరావు సమక్షంలో విశాఖ జిల్లా అధ్యక్షుడు బుగత నర్సింగ్‌రావు,గౌరవ అధ్యక్షుడు కె.వి. సుబ్బారావు, ప్రధానకార్యదర్శి శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో ఈ మహాగర్జన జరగనున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గర్జన రాష్ట్ర నలమూలల నుండి పెద్దఎత్తు బిసీలు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురావు రాజగిరి ఉదయగౌరి, యూత్ అధ్యక్షుడు రాజశేఖర్, కె. రామానాయుడు పి. గీతాంజలి, కనకల సాయి, లోహిత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అనంతగిరి మండలంలో వైఎస్ ఆర్ పార్టీ కుటుంబ కార్యక్రమం



అనంతగిరి : అనంతగిరి మండలంలో వైఎస్ ఆర్ పార్టీ కుటుంబ కార్యక్రమంలో భాగంగా ఈ ఎగువశోభ పంచాయతీ లో మర్ధ గుడ గ్రామములో అరకు సమన్వయకర్త శెట్టి పాల్గొణ పాల్గొని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు త్రాగునీరు విద్య వైద్యం గిరిజన ప్రజలకు అందడంలేదని ప్రభుత్వానికి ఖనిజ సంపద కావాలి తప్ప గిరిజనులు వద్దని తెలుగుదేశం ప్రభుత్వం ఈరకంగా పాలన చేస్తుందని అన్నారు.

ప్రతి కుటుంబం దగ్గరకు వెళ్ళి వైయస్ఆర్‌నకు మిస్సిడ్ కాల్ చేసి కుటుంబ సభ్యత్వాలు నమోదుచేసారు.

ఈకార్యక్రమంలో అనంతగిరి వైఎస్ ఆర్ పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్. బి. శ్రీను. జె. ఆనంద్ కుమార్. జి. శంకర్. ప్రసాద్. యస్ టి సెల్ అధ్యక్షుడు. అశోక్ మరియు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చిత్రభాను

## వెంకటేష్ మూవీతో పాటు.. ఎన్టీఆర్ బయోపిక్



నేనే రాజు నేనే మంత్రి చిత్రంతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చేశారు దర్శకుడు తేజ. త్వరలో ఆయన ఎన్టీఆర్ బయోపిక్‌ను తెరకెక్కించనున్నారు. దీనికి నందమూరి తారక రామారావు తనయుడు బాలకృష్ణ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ఆయనే టైటిల్ రోల్ కూడా పోషించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో దర్శకుడు తేజ తన కొత్త చిత్ర విషయాలను అభిమానులతో పంచుకున్నారు. ఎన్టీఆర్ బయోపిక్‌తో పాటు, అగ్ర కథానాయకుడు వెంకటేష్‌తో ఓ సినిమా చేయనున్నారు. ఈ విషయాన్ని ఫేస్‌బుక్ వేదికగా పంచుకున్న ఆయన.. రెండు సినిమాలు త్వరలోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు. నటీనటుల వివరాలు, తేదీ, వేదిక అన్నీ తానే స్వయంగా చెబుతానని అంతవరకూ వేచి చూడాలని పేర్కొన్నారు.

ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ కూడా ఎన్టీఆర్ బయోపిక్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అది ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి దృష్టి కోణం నుంచి ఉంటుందని, అందుకే ఆ సినిమాకు లక్ష్మీస్ ఎన్టీఆర్ అని పేరు పెట్టినట్లు తెలిపారు. అయితే ఇందులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని చెప్పిన ఆయన, వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి సినిమాను విడుదల చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. వర్మ లక్ష్మీస్ ఎన్టీఆర్ ప్రకటించిన నాటి నుంచి ఏదో ఒక సందర్భంలో వివాదం చెలరేగుతూనే ఉంది.

## యువరాజ్ పేరు వాడుకుంటోంది!

### ఆకాంక్షపై యువీ తల్లి మండిపాటు



దిల్లీ: క్రికెటర్ యువరాజ్ సింగ్ తల్లి షబ్నమ్, సోదరుడు జొరావర్ సింగ్‌పై గృహహింస కేసు నమోదైన సంగతి తెలిసిందే. జొరావర్ భార్య ఆకాంక్ష వీరిపై కేసు పెట్టింది. ఈ విషయమై తాజాగా యువీ తల్లి షబ్నమ్ సింగ్ స్పందించారు. అసలు యువరాజ్‌కు ఈ కేసుతో సంబంధం ఏమిటని ప్రశ్నించారు. అసలు యువీకి ఇవన్నీ భరించాల్సిన అవసరమేంటి? ఆకాంక్ష యువీ తమ్ముడు జొరావర్ భార్య మాత్రమే. ప్రతిసారీ యువరాజ్ అరెస్ట్ అయ్యాడా అంటూ వస్తోన్న ప్రశ్నలకు చిత్రవధ అనుభవిస్తున్నాం. ఇప్పటివరకు ఆకాంక్ష ఇచ్చిన కొన్ని ఇంటర్వ్యూల్లో యువీ తనతో బాగానే ఉండేవాడని పేర్కొంది. ఓ తమ్ముడిలా అన్ని విషయాల్లో సాయపడేవాడని చెప్పింది. ఇప్పుడేమో యువీపైనా కేసు పెట్టాలని చూసింది. అప్పటికప్పుడు ఆకాంక్ష ఇలాంటి ఆరోపణలు ఎలా చేసిందో నాకైతే అర్థంకావడం లేదు. రెండేళ్ల తర్వాత ఆకాంక్ష దేనికోసం ఇదంతా చేస్తోందో అర్థం కావడంలేదు. తన భర్త జొరావర్ కోసమైతే కాదని తెలుస్తోంది. మరి దేనికోసం ఇలాంటి ఆరోపణలన్నీ?? యువరాజ్ పేరు వాడుకుంటూ డబ్బు రాబట్టాలని చూస్తోంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు షబ్నమ్.

యువరాజ్ కుటుంబ సభ్యులపై ఆకాంక్ష గురుగ్రామ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు యువీ కుటుంబానికి నోటీసులు జారీ చేశారు. ఈ కేసుపై 21న తొలి విచారణ జరగనుంది.

## పెరగనున్న రైళ్ల వేగం

దిల్లీ: దేశ వ్యాప్తంగా వివిధ మార్గాల్లో రైళ్ల వేగాలు పెరగనున్నాయి. 500 కి.మీ కంటే ఎక్కువ దూరాన్ని ప్రస్తుత ప్రయాణ సమయం కన్నా సుమారు 2 గంటల ముందుగానే చేరుకోవచ్చు. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ నుంచి ఉత్తర్వులు అందాయని రైల్వే సీనియర్ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. దీనికి అనుగుణంగా ప్రయాణ వేళల్లో కూడా మార్పులు చేసినట్లు తెలిపారు. ఈ విధానం నవంబర్ నెల నుంచి అమలులోకి వస్తుందన్నారు. కొత్త కాలమాన పట్టిక అమల్లోకి వస్తే ప్రయాణ సమయం 15 నిమిషాల నుంచి 2 గంటల వరకు తగ్గే అవకాశం ఉందన్నారు.


ప్రయోగాత్మకంగా 50 రైళ్లలో కొత్త టైం టేబుల్‌ను అమలు పరచనున్నారు. దీనివల్ల ప్రయాణ సమయం గంట నుంచి రెండు గంటల వరకు తగ్గుతుందని భావిస్తున్నారు. అనంతరం ఈ విధానాన్ని దేశ వ్యాప్తంగా 500 రైళ్లలో ప్రవేశపెట్టనున్నారు.

దీనిలో భాగంగానే రైల్వేశాఖ వివిధ మార్గాల్లో 50 మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను సూపర్‌ఫాస్ట్ సర్వీసులుగా మార్చనుంది. రైళ్ల సరాసరి వేగాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారి వివరించారు.

దీనివల్ల భోపాల్ నుంచి జోధ్‌పూర్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ 95 నిమిషాల ముందుగానే చేరుకుంటుంది. గువాహటి నుంచి ఇండోర్ వెళ్లే ప్రత్యేక రైలు 2,330కి.మీ దూరాన్ని 115 నిమిషాల ముందుగానే పూర్తి చేస్తుంది.

అలాగే, ఘజియాపూర్ నుంచి బంద్రా వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు 1929 కి.మీ ప్రయాణ సమయం 95 నిమిషాలు తగ్గుతుంది.

## దెబ్బ తిన్న పులిని ఎవరూ వేటాడలేరు.. సల్మాన్..



దీపావళి పండుగను పురస్కరించుకొని టైగర్ జిందా హై సినిమా ఫస్ట్ లుక్‌ను బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ట్విట్టర్‌లో రిలీజ్ చేశాడు. ఏక్ థా టైగర్ చిత్రంలో సీక్రెట్ ఏజెంట్ గా కనిపించిన సంగతి తెలిసిందే. ట్యూబ్ లైట్ చిత్రం ఘోర పరాజయం పొందిన తర్వాత వస్తున్న ఈ సల్మాన్ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

అక్టోబర్ 18న రిలీజ్ చేసిన పస్ట్ లుక్‌లో సల్మాన్ గన్ పట్టుకొని సీరియస్‌గా చూస్తున్న స్టిల్‌ను తన ట్విట్టర్ అకౌంట్‌లో రిలీజ్ చేశాడు. ఫొటోతోపాటు దెబ్బతిన్న పులిని ఎవ్వరూ వేటాడలేరు' అని కాప్షన్‌ను సల్మాన్ పెట్టడం గమనార్హం. దీపావళి కానుకగా ఇచ్చిన ఫస్ట్ లుక్ నచ్చిందా.. క్రిస్‌మస్‌కు మళ్లీ కలుద్దాం అంటూ ట్విట్ చేశాడు..

క్రిస్మస్ సందడిరేగా డిసెంబర్ 22న ఈ సినిమా విడుదల కానున్నది. సల్మాన్ గత చిత్రం ట్యూబ్ లైట్ బాక్సాఫీస్ వద్ద బోల్తాపడింది.

ఈ మధ్యకాలంలో సల్మాన్ కెరీర్‌లోనే అత్యంత చెత్త చిత్రమనే అపవాదును మూటగట్టుకొన్నది. ఈ నేపథ్యంలో టైగర్ జిందా హై చిత్రంపై మరింత ఆసక్తి నెలకొన్నది.

ఈ నేపథ్యంలో ఏక్ థా టైగర్ సీక్వెల్‌గా వస్తున్న టైగర్ జిందా హైతో సల్మాన్ ఖాన్ మరో హిట్ కొట్టేందుకు సిద్ధమయ్యాడు. యశ్ రాజ్ ఫిలింస్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ సినిమాకు అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహించనున్నాడు. సల్మాన్‌కు సూపర్ హిట్ జోడి కత్రినా కైఫ్ ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్నది.


## అనుష్క బరువు కోసం 5 కోట్లు..




బాహుబలితో జాతీయ స్థాయి గుర్తింపు పొందిన తారల్లో అనుష్క ఒకరు. అయితే బాహుబలి తర్వాత ప్రభాస్, రానాకు వచ్చిన అవకాశాలు అనుష్క రాకపోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అందుకు ఆమె బరువే కారణం అని బలంగా వినిపించింది. అంతేకాకుండా ప్రభాస్‌తో అఫైర్ అనే గాసిప్ కూడా అనుష్కకు ప్రతికూలంగా మారిందనే ఊహాగానాలు వినిపించాయి. అనుష్క కెరీర్‌కు ప్రతికూలంగా మారిన అంశాల్లో ఆమె బరువు ఒకటన్న విషయంపై ఎలాంటి సందేహం అక్కర్లేదు. బాహుబలి తర్వాత అనుష్క చేతిలో ఉన్న చిత్రం భాగమతి మాత్రమే. ఈ చిత్రం రిలీజ్ ఎప్పుడో అనే విషయంపై ఉలుకు పలుకు లేదు.

బాహుబలి తర్వాత బాగా లావై పోయిన అనుష్క భాగమతి చిత్రంలో అలానే నటించింది. అయితే ఆమె షేప్‌ను తగ్గించడానికి గ్రాఫిక్స్‌ను ఎక్కువగా వాడుతున్నారట. గ్రాఫిక్ వర్క్ కారణంగా సినిమా లేట్ అవుతున్నదనే మాట వినిపిస్తున్నది. భాగమతి రూపాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు 5 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్టు సమాచారం. అరుంధతి, రుద్రమదేవి చిత్రాల మాదిరిగానే భాగమతిని తీర్చి దిద్దేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ఇక బాహుబలిలో దేవసేన పాత్ర కోసం, ఆ తర్వాత సైజ్ జీరో కోసం బాగా బరువు పెరిగింది. దాంతో మళ్లీ యధావిధిగా మారడానికి చాలా కష్టంగానే మారింది. ఈ లోగా పరిశ్రమలో నాజూకుగా ఉన్న యువ హీరోయిన్ల నుంచి పోటీ బాగానే పెరిగింది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో సాహో చిత్రంలో అందిన అవకాశాన్ని అనుష్క చేజార్చుకొన్నది. సాహోలో ప్రభాస్ సరసన తొలుత అనుష్కను బుక్ చేశారనే వార్త ఫిలిం సర్కిళ్లలో గుప్పుమన్నది. అయితే బరువు కారణంగా అనుష్కను తప్పించి ఆమె స్థానంలో శ్రద్ధా కపూర్‌ను ఎంపిక చేశారనే వార్త వెలుగులోకి వచ్చింది.

## రోబో '2.0' నన్ను చేయమన్నారు: అమీర్ ఖాన్





ఇండియన్ సినిమా స్క్రీన్ మీద రోబో అంటే భారతీయులందరికీ గుర్తొచ్చేది కేవలం సూపర్ స్టార్ రజనీకాంత్ మాత్రమే. 2010లో రజనీ హీరోగా శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'రోబో' చిత్రం భారీ విజయం సాధించింది. త్వరలో ఈచిత్రానికి సీక్వెల్‌గా '2.0' అనే సినిమా రాబోతోంది. అయితే ఇటీవల ఇంటర్వ్యూలో బాలీవుడ్ మిస్టర్ పర్ ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ ఆసక్తికర విషయం వెల్లడించారు. '2.0' చిత్రాన్ని దర్శకుడు శంకర్ తనకు ఆఫర్ చేశారని, తాను స్క్రిప్టు కూడా చదివానని, సినిమా పెద్ద హిట్టవుతుందని నాకు అప్పుడే అర్థమయింది అన్నారు. అప్పట్లో రజనీ సర్ అనారోగ్యం పాలయ్యారు. దీంతో '2.0' నేను చేయలేను, అమీర్ ఖాన్ అయితే బావుంటుంది, అతన్ని ఒకసారి అడిగి చూడు అని శంకర్‌కు సూచించారట. దాని గురించి రజనీ సర్ నాకు కాల్ కూడా చేశారు. శంకర్ వెంటనే నా వద్దకు '2.0' స్క్రిప్టుతో వచ్చారు అని.... అమీర్ ఖాన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 2.0 స్క్రిప్ట్ చదువుతున్నపుడు రోబో పాత్రలో తనకు రజనీకాంత్ మాత్రమే కనిపించారు, ఆయన స్థానంలో నన్ను ఊహించుకోలేకపోయాన్న, అందుకే నేను సినిమా చేయలేనని శంకర్‌కి చెప్పాను... అని అమీర్ ఖాన్ తెలిపారు. నేను రజనీ సర్‌కు పెద్ద అభిమానిని.

ఆయన పాత్రలో నన్ను నేను ఊహించుకోలేకపోయా. ఆయన స్థానాన్ని ఎవ్వరూ భర్తీ చేయలేరు అని దర్శకుడు శంకర్ కు కూడా చెప్పాను అని అమీర్ ఖాన్ తెలిపారు. ఇండియాలోనే ఈచిత్రాన్ని బిగ్గెస్ట్ చిత్రంగా రూపొందిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా నటిస్తుండగా, బాలవుడ్ స్టార్ అక్షయ్ కుమర్ విలన్ పాత్ర చేస్తున్నారు. ఇండియన్ సినీ చరిత్రలోనే తొలిసారిగా రూ. 450 కోట్లు ఈ సినిమా కోసం ఖర్చు పెడుతున్నారు.

## తుపాకులు విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

హైదరాబాద్: నగరంలో తుపాకులు విక్రయించేందుకు ప్రయత్నించిన ఇద్దరు సభ్యుల ముఠాను రాచకొండ ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి ఓ దేశవాళీ తుపాకీ, విదేశీ తుపాకీ, బుల్లెట్లు, రెండు మొబైళ్లు స్వాధీనం చేసుకున్నారు.

ప్రకాశం జిల్లా పామూరు మండలం బూమ్‌రెడ్డిపల్లికి చెందిన ఈశ్వర్‌రెడ్డి బతుకుదెరువు కోసం ఛత్తీస్‌గఢ్‌లోని ఘర్గొడా జిల్లాలో స్థిరపడ్డాడు. డబ్బులు కోసం అనేక నేరాలకు పాల్పడి జైలు పాలయ్యాడు.



సాయిగణపతి ప్రాంగణ నియామకాలలో

## ఐబియాన్ ఇన్ఫోటెక్‌కు 8 మంది ఎంపిక



విశాఖ సిటీః ప్రముఖ నెట్‌వర్క్ నిర్వహణ సంస్థ 'ఐబియాన్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్', బెంగళూరు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఇసిఇ, సిఎస్ఇ, ఇఇఇ విభాగాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొన్నారని సాయి గణపతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. మురళీకృష్ణ తెలియజేశారు. కంపెనీ హెచ్‌ఆర్, టెక్నికల్ ప్రతినిధులు గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయగా 8మంది నియామకాలు పొందారు. సిస్టమ్ నెట్‌వర్కింగ్‌లో ఫైబర్ ఆప్టిక్ వంటి నిర్వహణ, డాటా సెంటర్ నిర్వహణ, సమస్యల పరిష్కరణ, రౌటర్ ఆకృతీకరణ, డాటా కమ్యూనికేషన్ నిర్వహణ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలో వీరిని ట్రైనింగ్ అనంతరం నియమించమన్నామని కంపెనీ హెచ్‌ఆర్ అబ్దుల్ జూబర్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాలల కరస్పాం డెంట్ ఎస్.వేణుగోపాల్, టిపిఓ రమేష్‌నాయుడు, స్పాక్ అధికారి పి. జానీఖాన్, వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

ఈ ప్రాంగణ ఎంపికలలో సాయిగణపతి, లెండీ, అవంతి కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈస్టర్న్ ఫ్లీట్ రక్తదాన శిబిరం






విశాఖపట్నంః నేవీ డే ఉత్సవాలలో భాగంగా ఐఎన్ఎస్ జలశ్వలో ఈస్టర్న్ ఫ్లీట్ రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరంలో 157 మంది వరకు అధికారులు, నావికులు, మరియు డిఫెన్స్ సివిలియన్స్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరు దానం చేసిన రక్తాన్ని ఎఎస్ రాజా బ్లడ్ బ్యాంక్‌కు పంపించారు. కమొడోర్ సిద్ధార్థ సంత్, ఆఫీసర్ ఇన్‌ఛార్జ్ ఫ్లీట్ మెయింటెనెన్స్ యూనిట్ శిబిరాన్ని ప్రారంభించారు. దాతల నుంచి 125 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఒక యూనిట్ రక్తంతో కనీసం 04 జీవితాలను నిలబెట్టగలమని సిద్ధార్థ సంత్ తెలిపారు.

కమల్‌హాసన్‌కు

## ఆ హక్కు లేదు



చెన్నై : డెంగీ వ్యాధిని నయం చేయడానికి ఉపయోగించే నీల వెంబు వైద్యం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విలక్షణ నటుడు కమల్‌హాసన్‌పై తమిళనాడు ఆరోగ్య శాఖ మంత్రి విజయ భాస్కర్ మండిపడ్డారు. కమల్ శాస్త్రవేత్త కాదని, నీలవెంబు వైద్యం గురించి మాట్లాడే హక్కు, అర్హత ఆయనకు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమల్ లాంటి నటుడు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు భయాందోళనకు గురి కాకూడదనే తాను ట్వీట్ చేశానని కమల్ తెలిపారు. దీనిపై మీడియాతో మాట్లాడిన కమల్‌హాసన్.. తన మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారని వివరణ ఇచ్చారు. ఎలాంటి వైద్య సలహాలు లేకుండా ఆయుర్వేద మందులు వాడటం సరికాదని మాత్రమే తాను చెప్పానని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత కమల్‌హాసన్ తరుచూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లోకి ఎక్కుతున్నారు. ఇటీవల పెద్దనోట్ల రద్దు నిర్ణయానికి తొందరపడి మద్దతు తెలిపానంటూ ప్రజలకు క్షమాపణ చెప్పడం చర్చనీయాంశమైంది.

## నిండు కుండలా శ్రీశైలం జలాశయం



కర్నూలు: ఎగువ నుంచి వస్తున్న వరద నీటి ప్రవాహాల కారణంగా శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాగార్జున సాగర్ డ్యామ్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. గడిచిన 24 గంటల్లో 2.72లక్షల క్యూసెక్కుల నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు వచ్చినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. శ్రీశైలం జలాశయం ఇన్‌ఫ్లో 1,13,038 క్యూసెక్కులు ఉండగా.. 1,12,018 క్యూసెక్కులు ఔట్‌ఫ్లోగా ఉంది.

శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883.90 అడుగుల నీటిమట్టంతో నిండుకుండను తలపిస్తోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 209 టీఎంసీల నీరు నిల్వ ఉందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

గవర్నర్ నరసింహన్‌కు

## మాతృ వియోగం



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ తల్లి కన్నుమూశారు. ఆయన తల్లి విజయలక్ష్మి శ్రీనివాసన్ (94) నిన్న రాత్రి నిద్రలోనే తుది శ్వాస విడిచారు. ఈ మేరకు రాజ్‌భవన్ ఓ ప్రకటనలో తెలిపింది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్‌భవన్ సందర్శించి గవర్నర్ తల్లి భౌతికకాయానికి పుష్పగుచ్ఛంతో నివాళులర్పించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా సంతాపం ప్రకటించారు. అనంతరం పలువురు అధికార అనధికార ప్రముఖులు రాజ్‌భవన్‌కు వెళ్ళి గవర్నర్‌కు సానుభూతి తెలిపారు. విజయలక్ష్మి అంత్యక్రియలు నేడే హైదరాబాదులోని పంజాగుట్ట స్మశానవాటికలో జరుగనున్నాయి.

## దేశం మారే యోచనలో క్రికెటర్ శ్రీశాంత్



న్యూఢిల్లీ:2013ఐపీఎల్‌లో స్పాట్ ఫిక్సింగ్ ఉదంతంలో నిందితుడైన క్రికెటర్ శ్రీశాంత్ వేరే దేశం తరపున క్రికెట్ ఆడే యోచనలో ఉన్నాడు. గత కొన్నేళ్లుగా శ్రీశాంత్ పట్ల భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బీసీసీఐ) వ్యవహరిస్తున్న వైఖరికి తీవ్ర మనస్తాపం చెందిన అతను ఇక టీమిండియాకు ఆడే అవకాశం లేకపోవచ్చనే అభిప్రాయానికి వచ్చాడు. దీనిలో భాగంగా తాను వేరే దేశానికి ప్రాతినిథ్యం వహించాలనుకున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ ఆసియా నెట్ న్యూస్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశాడు. ఒకవేళ బీసీసీఐ తనపై నిషేధాన్ని కొనసాగిస్తే మాత్రం తన దారి తాను చూసుకుంటాననే హెచ్చరికలు జారీ చేశాడు. 'నన్ను బీసీసీఐ నిషేధించింది. అంతేకానీ ఐసీసీ కాదు. అంటే నేను భారత్ మాత్రం ఆడకూడదు. వేరే దేశానికి క్రికెట్ ఆడొచ్చు కదా. నా వయసు ఇంకా 34 ఏళ్లే.

నా కెరీర్ చాలా ఉంది. ఇంకా ఆరేళ్లుగా పైగా క్రికెట్ ఆడే సత్తా ఉంది.

ఒక వ్యక్తిగా నాకు క్రికెట్ అంటే ఇష్టం. అందుచేత క్రికెట్‌నే ఆడాలనుకుంటున్నా. బీసీసీఐ అనేది ఒక ప్రైవేట్ సంస్థ. అలానే వేరే దేశానికి క్రికెట్ ఆడతా. నాపై నిషేధం కొనసాగించే నిర్ణయం బీసీసీఐకే వదిలేశా.


సత్యమేవ జయతే

ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

# అయోడీన్ కొరత లోపముల నివారణ



- సాధారణ శారీరక ఎదుగుదల & మానసికాభివృద్ధికి అయోడీన్ ఒక ఆవశ్యక సూక్ష్మ పోషకము
- అయోడీన్ కొరత గల ఆహారము అయోడీన్ కొరత లోపములు అనగా అబార్షన్, మృతశిశువు పుట్టుక, తక్కువ బరువు, మానసిక వైకల్యం (మానసిక & శారీరక వృద్ధి మాంద్యం), చెవిటితనము, మెల్ల కంటిచూపు, హైపోథైరాయిటిజం మరియు గాయిటర్లులకు దారి తీస్తుంది.
- అయోడీన్ కొరత లోపములలో కొన్ని శాశ్వతమైనవి మరియు కోలుకోలేనివి క్రమ తప్పకుండా అయోడైజ్డ్ సాల్ట్‌ను తీసుకొనుట ద్వారా వీటిని రాకముందే సులభంగా నివారించవచ్చు.
- రోజువారీ ఆమోదిత అయోడీన్ వాడకం 0-59 నెలలు 90 మైక్రో గ్రాములు, 6-12 సంవత్సరాలు - 120 మైక్రోగ్రాములు, 12 సంవత్సరములు - 150 మైక్రో గ్రాములు మరియు గర్భిణి పాలిచ్చు స్త్రీలు - 250 మైక్రో గ్రాము

davp 17135/13/0009/1718

## అయోడైజ్డ్ సాల్ట్ దేశం మొత్తంలో అందుబాటులో ఉంది

జాతీయ అయోడిన్ డెఫిషియన్సీ డిజార్డర్స్ కంట్రోల్ ప్రోగ్రామ్
డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్,
ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము
www.mohfw.nic.in

NATIONAL HEALTH MISSION राष्ट्रीय स्वास्थ्य मिशन
स्वच्छ भारत एक कदम स्वच्छता की ओर
Be Wise! Get your child fully immunized
आयोडीन नमक


VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com